E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 188 (కాంప్లిమెంటరీ కాపీ) 11-4 - 2024 పేజీలు : 12

Digital Edition






## భువనగిరి లోక్ సభ స్థానంపై రేవంత్ సమీక్ష

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటిలో సమావేశం**

**అక్కడికి వెళ్లిన సిఎం రేవంత్**

**భువనగిరి నేతలతో సుదీర్ఘ చర్చలు**

**అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం**

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పలు పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు. తాజాగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ నేడు సమీక్ష నిర్వహించారు. వివరాలు 2లో



### తీహార్ జైలు నుంచి

## మరో సందేశం ఇచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

**-రాజ్యాంగ రక్షణకు తాను సిద్ధమన్న ఢిల్లీ సీఎం**

**-నియంతృత్వ ప్రభుత్వమంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు**

అన్ని అవరోధాలు, దౌర్జన్యాలను ఎదుర్కుంటానంటూ భార్య సునీతకు చెప్పిన కేజ్రీవాల్ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన భార్య సునీతా కేజ్రీవాల్ ద్వారా ఆప్ నేతలకు కీలక సందేశం పంపించారు. రాజ్యాంగ రక్షణకు తాను సిద్ధంగా ఉన్నానని, కేంద్రంలోని నియంత ప్రభుత్వం సృష్టిస్తున్న అన్ని అవరోధాలు, దౌర్జన్యాలను భరించేందుకు తాను రెడీగా ఉన్నట్టు భార్య సునీతకు ఆయన చెప్పారని ఆప్ కీలక నేత, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం, ఆప్ శ్రేణులు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని కేజ్రీవాల్ కోరినట్టు తెలిపారు. వివరాలు 2లో



## కవిత పిటీషన్‌పై విచారణ 26కు వాయిదా..

ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ తనను విచారించడంపై సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటీషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు, తదుపరి విచారణను ఈనెల 26కి వాయిదా వేసింది. కవిత దాఖలు చేసిన పిటీషన్‌పై సమాధానం ఇవ్వాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది ప్రత్యేక న్యాయస్థానం. కవితను ప్రశ్నించడంపై రిప్లై దాఖలు చేయడం లేదని సీబీఐ తెలిపింది. సీబీఐ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కవిత తరపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. కవితను మళ్లీ ప్రశ్నించాల్సి వస్తే ముందే సమాచారం ఇవ్వాలని జడ్జి ఆదేశించారు.



### వారణాసిలో శిఖండీ!

## మోదీపై బరిలోకి ట్రాన్స్ జెండర్

**నరేంద్ర మోదీపై మరో నయా అస్త్రం**

**ఆచార్య మహా మండలేశ్వరీ హేమాంగి సఖీ మాత పోటీ**

**ఆప్.. ఎస్పీ ఓట్లకు చిల్లు**

**ఆర్ఎస్ఎస్ శిఖండి వ్యూహం**

(వారణాసి ప్రతినిధి): వారణాసి లోక్‌సభ స్థానంలో అప్రతిహాత విజేయుడి చరిత్ర కోసం తపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై ఓ ట్రాన్స్‌జెండర్ పోటీ చేస్తున్నారు. ఆమె కూడా హిందూ అస్త్ర శస్త్రాలతో బరిలోకి రావటం విశేషం. అంతే కాదు, ప్రధాని మోదీ జన్మస్థలి గుజరాతీ యోధురాలు కావటం మరో గొప్ప అంశం. అటు భక్తుల బలగంతో, ఇటు ఆర్థిక బలంలో తన యుద్ధ రథాన్ని సవారీ పరుగులు పెట్టించే ధీర. అందుకే ప్రధాని మోదీపై ప్రధాన ప్రతిపక్ష పార్టీల యుద్ధం నామమాత్రంగానే భావిస్తుంటే.. మరి ఈ అభినవ శిఖండి.. ఈ నయా భీష్ముడిని ఎలా ఎదుర్కొంటుంది. ఎలా ఢీకొంటుంది? అసలు ఈమె గెలవాలంటే శివుడి వరం పొంది ఉండాలి, పైగా మోదీ అస్త్ర సన్యాసం చేయాలి. 2లో



### మోసం చేసేందుకు

## కేసీఆర్ మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారు: కొండా సురేఖ

**-కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి**

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని వ్యాఖ్య**

**మూడు నెలల కాలంలోనే ఆరు పథకాలు అమలు చేశామన్న మంత్రి**

2లో

తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ మరోసారి ప్రజల వద్దకు వస్తున్నారని... ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## వారణాసిలో శిఖండీ! మోదీపై బరిలోకి ట్రాన్స్ జెండర్

నరేంద్ర మోదీపై మరో నయా అస్త్రం
ఆచార్య మహా మండలేశ్వరీ హేమాంగి సఖీ మాత పోటీ
ఆప్.. ఎస్పీ ఓట్లకు చిల్లు
ఆర్ఎస్ఎస్ శిఖండి వ్యూహం

(వారణాసి ప్రతినిధి) :వారణాసి లోక్‌సభ స్థానంలో అప్రతిహాత విజేయుడి చరిత్ర కోసం తపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై ఓ ట్రాన్స్‌జెండర్ పోటీ చేస్తున్నారు. ఆమె కూడా హిందూ అస్త్ర శస్త్రాలతో బరిలోకి రావటం విశేషం. అంతే కాదు, ప్రధాని మోదీ జన్మస్థలి గుజరాతీ యోధురాలు కావటం మరో గొప్ప అంశం. అటు భక్తుల బలగంతో, ఇటు ఆర్థిక బలంలో తన యుద్ధ రథాన్ని సవారీ పరుగులు పెట్టించే ధీర. అందుకే ప్రధాని మోదీపై ప్రధాన ప్రతిపక్ష పార్టీల యుద్ధం నామమాత్రంగానే భావిస్తుంటే.. మరి ఈ అభినవ శిఖండి.. ఈ నయా భీష్ముడిని ఎలా ఎదుర్కొంటుంది. ఎలా ఢీకొంటుంది? అసలు ఈమె గెలవాలంటే శివుడి వరం పొంది ఉండాలి, పైగా మోదీ అస్త్ర సన్యాసం చేయాలి. ఇవీ ప్రస్తుతం వారణాసిలో జనంలో చర్చనీయాంశ ప్రశ్నలు.

### ఎవరీ బంగారు సఖీ

వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీపై పోటీకి దిగిన హేమాంగి సఖీ మాత, అఖిల భారత హిందూ మహాసభ నేత. గుజరాత్ లోని వడోదరలో జన్మించారు. ఆమె ప్రపంచంలోనే భగవద్గీతను బోధిస్తున్న తొలి ట్రాన్స్‌జెండర్‌గా గుర్తింపు పొందారు. 2019లో ఆచార్య మహామండలేశ్వర్‌గా పట్టాభిషిక్తులయ్యారు. కాగా, ఆమె తండ్రి ఓ ఫిలిం డిస్ట్రిబ్యూటర్.. ప్రస్తుతం ముంబయిలో ఉన్నారు. గొప్ప ఆధ్యాత్మికపరురాలిగా ఆమె బరిలోకి దిగటంతో.. హిందుత్వ నినాదమే ఊపిరిగా ముందుకు సాగుతున్న బీజేపీకి హేమాంగి సఖీ దెబ్బ తప్పదు.

### ఆప్.. ఎస్పీలకే పెద్ద దెబ్బ

ఇక ఇప్పటివరకు రెండు ఎన్నికల్లోనూ మోదీకి ప్రధాన పోటీదారులుగా ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ లౌకిక భావజాలంతో ముందుకు సాగాయి. హిందుత్వ నినాదం బీజేపీకి వరంలా పనిచేసింది. 1991 నుంచి వారణాసి బీజేపీకి కంచుకోటగా మారిపోయింది. ఇక్కడి హిందూజనం కమలం గుర్తుకే కట్టుబడిపోయారు. 2004లో మాత్రం బీజేపీ చేజారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్ కుమార్ మిశ్రా 57 వేల ఓట్ల మెజారిటీతో బీజేపీ అభ్యర్థి శంకర్ ప్రసాద్ జైశ్వాల్ పై విజయం సాధించారు. ఈ విధంగా జైశ్వాల్ జైత్రయాత్రకు గండి పడింది. ఆ తర్వాత 2009 మురళీమనోహర్ జోషీ విజయం సాధించి బీజేపీకి పునరుత్తేజం తెచ్చారు. ఇక 2014లో మోదీ మాటల హావభావాలకు వారణాసి ఓటర్లు ఫిదా అయ్యారు. 2014లో మోదీ 3,71,784 మెజారిటీతో విజయం సాధిస్తే.. 2019లో ఈ మెజారిటీ 4,79,505ఓట్లకు చేరింది. ఇక 2024లో ఈ మెజారిటీ మరింత పెరుగుతుందని కమలనాథుల అంచనా. కానీ ..దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు కనిపిస్తున్నాయి. ఈ ఓటు బ్యాంకుతోనే అసలు సిసలు ఇబ్బంది.

### ఆర్ఎస్ఎస్ వ్యూహమే!

%ఇప్పుడు హిందూ మహాసభ బీజేపీకి పోటీగా అభ్యర్థిని పెట్టడం, అందులోనూ హేమాంగి సఖి మాత ముందుకు రావడంతో ఆసక్తికర చర్చ జరుగుతోంది. బీజేపీ భావజాలంతోనే హిందూ మహా సభ ఉన్నా ఎందుకు మోదీ పైనే పోటీ పెడుతోంది అన్నది కూడా చర్చకు దారితీసింది. కానీ, ఇందులో మరో కోణం కూడా ఉంది. హిందువుల్లో మోదీ వ్యతిరేక ఓటు బ్యాంకును కొల్లగొట్టటానికే ఆమెను బరిలోకి ఆర్ఎస్ఎస్ ప్రయోగించినట్టు మరో కథనం వినిపిస్తోంది. ఎందుకంటే.. వారణాసిలో బీజేపీ ప్రభావం తగ్గినట్టు కనపడకూడదు. హిందుత్వం సజీవమే.. వారణాసి ప్రజలు హిందుత్వానికే ఓటు వేస్తారు, లౌకిక శక్తులకు కాదు.. అనే చరిత్రను తెరమీదకు తీసుకువచ్చేందుకే ఆర్ఎస్ఎస్ వ్యూహం పన్నినట్టు ప్రచారం జరుగుతోంది.

## భువనగిరి లోక్ సభ స్థానంపై రేవంత్ సమీక్ష



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటిలో సమావేశం
అక్కడికి వెళ్లిన సిఎం రేవంత్
భువనగిరి నేతలతో సుదీర్ఘ చర్చలు
అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పలు పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు. తాజాగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ నేడు సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ లో ఉంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ నివాసంలో రాజ గోపాల్ తో పాటు భువనగిరి లోక్ సభ పరిధిలోని ముఖ్యనేతలు,కార్యకర్తలు హాజరయ్యారు..

వారితో రేవంత్ సుదీర్ఘంగా చర్చించారు.. అక్కడ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వారికి ఎన్నికల వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు.


## వారణాసిలో శిఖండీ! మోదీపై బరిలోకి ట్రాన్స్ జెండర్

వారణాసిలో శిఖండీ! మోదీపై బరిలోకి ట్రాన్స్ జెండర్
నరేంద్ర మోదీపై మరో నయా అస్త్రం
ఆచార్య మహా మండలేశ్వరీ హేమాంగి సఖీ మాత పోటీ
ఆప్.. ఎస్పీ ఓట్లకు చిల్లు
ఆర్ఎస్ఎస్ శిఖండి వ్యూహం

వారణాసి (ప్రతినిధి): వారణాసి లోక్‌సభ స్థానంలో అప్రతిహాత విజేయుడి చరిత్ర కోసం తపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై ఓ ట్రాన్స్‌జెండర్ పోటీ చేస్తున్నారు. ఆమె కూడా హిందూ అస్త్ర శస్త్రాలతో బరిలోకి రావటం విశేషం. అంతే కాదు, ప్రధాని మోదీ జన్మస్థలి గుజరాతీ యోధురాలు కావటం మరో గొప్ప అంశం. అటు భక్తుల బలగంతో, ఇటు ఆర్థిక బలంలో తన యుద్ధ రథాన్ని సవారీ పరుగులు పెట్టించే ధీర. అందుకే ప్రధాని మోదీపై ప్రధాన ప్రతిపక్ష పార్టీల యుద్ధం నామమాత్రంగానే భావిస్తుంటే.. మరి ఈ అభినవ శిఖండి.. ఈ నయా భీష్ముడిని ఎలా ఎదుర్కొంటుంది. ఎలా ఢీకొంటుంది? అసలు ఈమె గెలవాలంటే శివుడి వరం పొంది ఉండాలి, పైగా మోదీ అస్త్ర సన్యాసం చేయాలి.

ఇవీ ప్రస్తుతం వారణాసిలో జనంలో చర్చనీయాంశ ప్రశ్నలు.

వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీపై పోటీకి దిగిన హేమాంగి సఖీ మాత, అఖిల భారత హిందూ మహాసభ నేత. గుజరాత్ లోని వడోదరలో జన్మించారు. ఆమె ప్రపంచంలోనే భగవద్గీతను బోధిస్తున్న తొలి ట్రాన్స్‌జెండర్‌గా గుర్తింపు పొందారు. 2019లో ఆచార్య మహామండలేశ్వర్‌గా పట్టాభిషిక్తులయ్యారు. కాగా, ఆమె తండ్రి ఓ ఫిలిం డిస్ట్రిబ్యూటర్.. ప్రస్తుతం ముంబయిలో ఉన్నారు. గొప్ప ఆధ్యాత్మికపరురాలిగా ఆమె బరిలోకి దిగటంతో.. హిందుత్వ నినాదమే ఊపిరిగా ముందుకు సాగుతున్న బీజేపీకి హేమాంగి సఖీ దెబ్బ తప్పదు.

ఆప్.. ఎస్పీలకే పెద్ద దెబ్బ

ఇక ఇప్పటివరకు రెండు ఎన్నికల్లోనూ మోదీకి ప్రధాన పోటీదారులుగా ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ లౌకిక భావజాలంతో ముందుకు సాగాయి. హిందుత్వ నినాదం బీజేపీకి వరంలా పనిచేసింది. 1991 నుంచి వారణాసి బీజేపీకి కంచుకోటగా మారిపోయింది. ఇక్కడి హిందూజనం కమలం గుర్తుకే కట్టుబడిపోయారు. 2004లో మాత్రం బీజేపీ చేజారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్ కుమార్ మిశ్రా 57 వేల ఓట్ల మెజారిటీతో బీజేపీ అభ్యర్థి శంకర్ ప్రసాద్ జైశ్వాల్ పై విజయం సాధించారు. ఈ విధంగా జైశ్వాల్ జైత్రయాత్రకు గండి పడింది. ఆ తర్వాత 2009 మురళీమనోహర్ జోషీ విజయం సాధించి బీజేపీకి పునరుత్తేజం తెచ్చారు. ఇక 2014లో మోదీ మాటల హావభావాలకు వారణాసి ఓటర్లు ఫిదా అయ్యారు. 2014లో మోదీ 3,71,784 మెజారిటీతో విజయం సాధిస్తే.. 2019లో ఈ మెజారిటీ 4,79,505ఓట్లకు చేరింది. ఇక 2024లో ఈ మెజారిటీ మరింత పెరుగుతుందని కమలనాథుల అంచనా. కానీ ..దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు కనిపిస్తున్నాయి. ఈ ఓటు బ్యాంకుతోనే అసలు సిసలు ఇబ్బంది.

ఆర్ఎస్ఎస్ వ్యూహమే!

%ఇప్పుడు హిందూ మహాసభ బీజేపీకి పోటీగా అభ్యర్థిని పెట్టడం, అందులోనూ హేమాంగి సఖి మాత ముందుకు రావడంతో ఆసక్తికర చర్చ జరుగుతోంది. బీజేపీ భావజాలంతోనే హిందూ మహా సభ ఉన్నా ఎందుకు మోదీ పైనే పోటీ పెడుతోంది అన్నది కూడా చర్చకు దారితీసింది. కానీ, ఇందులో మరో కోణం కూడా ఉంది. హిందువుల్లో మోదీ వ్యతిరేక ఓటు బ్యాంకును కొల్లగొట్టటానికే ఆమెను బరిలోకి ఆర్ఎస్ఎస్ ప్రయోగించినట్టు మరో కథనం వినిపిస్తోంది. ఎందుకంటే.. వారణాసిలో బీజేపీ ప్రభావం తగ్గినట్టు కనపడకూడదు. హిందుత్వం సజీవమే.. వారణాసి ప్రజలు హిందుత్వానికే ఓటు వేస్తారు, లౌకిక శక్తులకు కాదు.. అనే చరిత్రను తెరమీదకు తీసుకువచ్చేందుకే ఆర్ఎస్ఎస్ వ్యూహం పన్నినట్టు ప్రచారం జరుగుతోంది.


## ముగిసిన రాజీవ్ రతన్ అంత్యక్రియలు



ఘనంగా నివాళులర్పించిన సిఎం రేవంత్
అధికార లాంచనాలతో జూబ్లీ హిల్స్ మహా ప్రస్థానంలో
బౌతిక కాయానికి అంత్యక్రియలు

హైదరాబాద్ : గుండెపోటుతో హఠాన్మరణం పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ బౌతికకాయానికి అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నేడు నిర్వహించారు. అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు హాజరై నివాళులు అర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు.

### గుండెపోటుతో కన్నుమూత

రాజీవ్ రతన్ గుండెపోటుతో మంగళవారం కన్నుమూశారు. రాజీవ్ రతన్ ప్రస్తుతం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా కొన సాగుతున్నారు. ఉదయం ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రతన్ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్?మెంట్? విచారణకు ఆయనే సారధ్యం వహించారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీగా, ఫైర్ సర్వీసెస్ డీజీగా పని చేశారు. హైదరాబాద్ రీజియన్ ఐజీగా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా వివిధ హోదాల్లో పని చేశారు. ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖను దిగ్భ్రాంతికి గురి చేసింది.

# సుప్రీం కోర్టుకు రామ్‌దేవ్ బాబా క్షమాపణలు

హైదరాబాద్ : తుప్పదారి పట్టించే అడ్వర్టైజ్‌మెంట్ కేసులో యోగా గురు రామ్‌దేవ్ బాబా, పతంజలి ఆయుర్వేద మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ మంగళవారం సుప్రీం కోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి నేడు వారు కోర్టులో విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఒక రోజు ముందే క్షమాపణలు తెలిపారు. పతంజలి ఉత్పత్తులకు సంబంధించి తప్పుదారి పట్టించే ప్రకటనల విషయాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే. ఇలాంటి ప్రకటనలు ఇవ్వొద్దంటూ సర్వోన్నత న్యాయస్థానం పతంజలి ఆయుర్వేదకు నోటీసులు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.1 కోటి జరిమానా విధిస్తామని కూడా హెచ్చరించింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పటిషన్‌లో కోర్టు ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఆ తరువాత కూడా ప్రకటనలు కొనసాగడాన్ని కోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. గతంలో ఇచ్చిన తీర్పును అమలు పరచనందుకు వారిపై కోర్టు ధిక్కరణ నేరం కింద చర్యలు ఎందుకు తీసుకోకూడదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేసింది. గతంలో చెప్పిన క్షమాపణలు అసంపూర్తిగా ఉన్నాయని, నిజాయతీ లోపించిందని వ్యాఖ్యానించిన కోర్టు చివరి అవకాశం ఇస్తున్నట్టు ఏప్రిల్ 2 నాటి తీర్పులో పేర్కొంది. ఈ క్రమంలో రామ్‌దేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణ నోటీసులు క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేశారు. "జరిగిన పొరపాటుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. భవిష్యత్తులో దీన్ని పునరావృతం కానీయనని మాటిస్తున్నాను. కోర్టు ఆదేశాల ఉల్లంఘన జరిగినందుకు బేషరుతుగా క్షమాపణలు చెబుతున్నాను" అని రామ్‌దేవ్ బాబా అఫిడవిట్ దాఖలు చేశారు



## తీహార్ జైలు నుంచి మరో సందేశం ఇచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

రాజ్యాంగ రక్షణకు తాను సిద్ధమన్న ఢిల్లీ సీఎం
నియంతృత్వ ప్రభుత్వమంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు
అన్ని అవరోధాలు, దౌర్జన్యాలను ఎదుర్కుంటానంటూ భార్య సునీతకు చెప్పిన కేజ్రీవాల్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన భార్య సునీతా కేజ్రీవాల్ ద్వారా ఆప్ నేతలకు కీలక సందేశం పంపించారు. రాజ్యాంగ రక్షణకు తాను సిద్ధంగా ఉన్నానని, కేంద్రంలోని నియంత ప్రభుత్వం సృష్టిస్తున్న అన్ని అవరోధాలు, దౌర్జన్యాలను భరించేందుకు తాను రెడీగా ఉన్నట్టు భార్య సునీతకు ఆయన చెప్పారని ఆప్ కీలక నేత, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం, ఆప్ శ్రేణులు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని కేజ్రీవాల్ కోరినట్టు తెలిపారు.రాజ్యాంగాన్ని రక్షించడమే నేడు అత్యంత ముఖ్యమైన విషయమంటూ కేజ్రీవాల్ చెప్పారని, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాడు 'సంవిధాన్ బచావో.. తనషాహీ హఠావో' దినంగా పాటించాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని రాయ్ పేర్కొన్నారు. కేజ్రీవాల్ నివాసంలో ఆయన భార్య సునీతా కేజ్రీవాల్‌తో పార్టీ నాయకత్వం భేటీ అయిన అనంతరం మంత్రి రాయ్ ఈ ప్రకటన చేశారు.

కాగా తీహార్ జైలులో ఉన్న సీఎం కేజ్రీవాల్‌ను మంగళవారం ఆయన భార్య సునీత, వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్ కలిశారు. ఏప్రిల్ 15 వరకు జుడీషియల్ కస్టడీని పొడిగించిన తర్వాత తొలిసారి వారు కేజ్రీవాల్‌ను మంగళవారం కలిశారు.

## నేను తగ్గినా, చంద్రబాబు తగ్గినా...
# అది మీ కోసమే: తణుకులో పవన్ కల్యాణ్

తణుకులో ప్రజాగళం సభ
హాజరైన పవన్ కల్యాణ్, చంద్రబాబు
తనదైన శైలిలో ప్రసంగించిన జనసేనాని

నా అక్షరాలు ప్రజాశక్తులు వహించే విజయ ఐరావతాలు... నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే ఆడపిల్లలు... ఇది రాసింది మన మండపాక పంచాయతీలో పుట్టిన దేవరకొండ బాలగంగాధర తిలక్ అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ తణుకు ప్రజాగళం సభలో ప్రసంగం ప్రారంభించారు. బాపు వంటి ఒక గొప్పచిత్రకారుడు కూడా తణుకులో పుట్టారని వెల్లడించారు. నన్నయ ఇక్కడే యజ్ఞయాగాదాలు చేసి భారతానికి శ్రీకారం చుట్టిన నేల ఇది... ఇస్రో రాకెట్లకు ఇంధనం అందిస్తున్న నేల ఇది... ఎంతో పురోభివృద్ధి ఉన్న నేల ఇది... అలాంటి నేల వైసీపీ పాలనలో కరప్షన్ క్యాపిటల్ గా మారిపోయిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక్కడ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉన్నారని, ఓ రైతు ధాన్యం తడిసిపోయిందని అడిగితే, ఆ మంత్రి ఎంతో ఛీత్కారంగా మాట్లాడారని పవన్ ఆరోపించారు. ఈ ఎన్నికలతో ఆ మంత్రి సర్వం తుడిచిపెట్టుకుపోవాలని అన్నారు.

"పదేళ్లుగా నేను పార్టీ పెట్టి యువత భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నాను. మరోవైపు, 2047 నాటికి దేశం భవిష్యత్ ఇలా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారు. ఇక, బలమైన నాయకుడు, ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి, 90వ దశకం చివర్లో విజన్ 2020 పేరిట ఒక సైబరాబాద్ పేరిట ఐటీ సిటీని రూపుదిద్దిన వ్యక్తి చంద్రబాబు. ఇవాళ తెలంగాణకు అదే అభివృద్ధి కేంద్రంగా నిలిచింది.

పార్టీలు కలిసుండాలి, లేకపోతే రాష్ట్రం అన్యాయం అయిపోతుందని 2014 నుంచి చెబుతున్నాం. పోలవరం అయిందా అని అడిగితే ఆ ఇరిగేషన్ మంత్రి ఓలమ్మీ తిక్కరేగిందా, ఓలమ్మీ తిమ్మిరెక్కిందా అంటూ డ్యాన్సులు చేస్తున్నాడు. ఇలాంటి పాటలకు అతడు డ్యాన్సులు ప్రాక్టీసు చేస్తుంటాడు. పోలవరం పునరావాసం గురించి చెప్పమంటే... అబ్బనీ తియ్యని దెబ్బ అంటూ మరో పాట ఎత్తుకుంటాడు. బూతులు తిట్టేవాళ్లు, డ్యాన్సులు చేసేవాళ్లు, దాడులు చేసేవాళ్లు వైసీపీ క్యాబినెట్లో మంత్రులుగా ఉన్నారు.



ఇవాళ చప్పట్లు కొట్టించుకోవడానికి ఇక్కడికి రాలేదు... మీకోసం మేం ఉన్నాం అని చెప్పడానికి వచ్చాం... మీ కోసం మేమెంతో తగ్గాం. చంద్రబాబు గారు ఎంతో తగ్గారు.. నేను కూడా తగ్గాను. ముఖ్యంగా జనసేన పార్టీ ఎంతో తగ్గింది. తణుకులో జనసేన పార్టీ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కూడా మేం తగ్గాల్సి వచ్చింది... ఓటు చీలకూడదన్నదే ప్రధాన కారణం. మా అన్నయ్య నాగబాబు అనకాపల్లి సీటును కూడా వదులుకున్నారు... ఇదంతా ఆడబిడ్డల భద్రత కోసం, రైతన్నల క్షేమం కోసం, కనీస వైద్య సదుపాయాల కోసం. దోపిడీ మీద దృష్టి ఉన్న వాడు ప్రజావసరాల గురించి ఏం పట్టించుకుంటాడు?

చంద్రబాబుతో, ప్రధాని మోదీతో సుదీర్ఘంగా చర్చించి ఈ కూటమిని తీసుకువచ్చాం. నాకు అధికారం లేకపోయినా, చంద్రబాబుకు అధికారం లేకపోయినా మాకు నష్టం లేదు. కానీ జగన్ ఐదేళ్ల పాటు డీఎస్సీ ఇవ్వలేదు. అలాంటి పాలకులు అధికారంలో ఉంటే ఎవరికీ భవిష్యత్ ఉండదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## మోసం చేసేందుకు కేసీఆర్ మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారు: కొండా సురేఖ

మూడు నెలల కాలంలోనే ఆరు పథకాలు అమలు చేశామన్న మంత్రి

తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ మరోసారి ప్రజల వద్దకు వస్తున్నారని... ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందన్నారు. బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పంటలు పండుతున్నాయంటే అందుకు కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగరే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందని ఆరోపించారు.

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి పనులు చేయలేదన్నారు. ఓవైపు హరీశ్ రావు, మరోవైపు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం మూడు నెలల కాలంలోనే ఆరు పథకాలను అమలు చేస్తోందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు తగిన గౌరవం ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు.బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై చేసే అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు.

## గురుకులానికి అరుదైన గౌరవం



**గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షలో ప్రతిభను చాటిన రమాదేవి ధనుంజయ గౌడ్ ను సన్మానించిన 2007 బ్యాచ్ కి చెందిన 7వ తరగతి విద్యార్థులు**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తీర్మాలాపూర్ గ్రామంలో పూర్వపు విద్యార్థులు ఇటీవల తెలంగాణ రాష్ట్ర గురుకుల బోర్డు నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పరీక్షలో తన ప్రతిభను చాటి ఉద్యోగానికి ఎంపికైన రమాదేవి ధనుంజయ గౌడ్ ను 2007బ్యాచ్ కి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 7వ,తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానించారు.పాలేపల్లి రమాదేవి ఎంతో కష్టపడి తనకి ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలనే గట్టి సంకల్పంతో చదివి గురుకుల ఉపాధ్యాయురాలుగా ఎంపికైనందుకు తిరుమలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల 2007 బ్యాచ్ కి చెందిన ఏడవ తరగతి వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు శాలువాలతో బహుమతులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మురళి గౌడ్, పెంటమీది హరి కిషోర్ గౌడ్, షాబాద్ శ్రీహరి గౌడ్, బల్ల భరత్ కుమార్ గౌడ్, ఎనికిరాల చిన్నయ్య గౌడ్, చెల్లాపురం సంతోష్ గౌడ్, లెంకపోతుల హరీష్ గౌడ్, మహేశ్వరం సతీష్ గౌడ్, చౌట శ్రీశైలం గౌడ్, మహేశ్వరం శ్రీకాంత్ గౌడ్ మొదలగు నాటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులనువినియోగించుకోవాలి



**-గ్రామ కార్యదర్శి కొర్రు రాజారాం**

ప్రజా గొంతుక /శాయంపేట /10/04/24

హనుమకొండజిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో చిర్రాకుంటలో జరిగే ఉపాధి హామీ పనిని పరిశీలించి షెడ్ నెట్ మరియు వాటర్ క్యాన్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ నాలుగు గంటలు కొలతల ప్రకారం పనిచేస్తే ప్రతికూలికి 300 రూపాయలు చొప్పున వారి యొక్క అకౌంట్ లో ప్రభుత్వ తరుపున జమ చేయడం జరుగుతుంది మరియు జాబు కార్డు కలిగిన వారు ఉపాధి పనికి రావలెను ఒకవేళ వంద రోజులు పనిలో గనక హాజరుకానిచో జాబ్ కార్డు నుండి వారి యొక్క పేరును తొలగించడం జరుగుతుంది కావున గ్రామంలోని జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనికి హాజరు కావాలని కూలీలకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, మేటి సాంబరాజు, కూలీలు పాల్గొన్నారు.

## శాయంపేట మండలంనూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక





**అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య  ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్**

ప్రజాగొంతుక న్యూస్  శాయంపేట /10/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండల వర్కింగ్ జర్నలిస్టులు నూతన ప్రెస్ క్లబ్ కమిటీనీ టియుడబ్లుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సతీష్ ను గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, ముఖ్య సలహదారులుగా  సీనియర్ జర్నలిస్టులు దుంపల మహేందర్ రెడ్డి, బాసాని  నాగభూషనంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు, తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నిజం తప్పిన వ్యవస్థ పై మడమ తిప్పకుండా ప్రజలకు, ప్రభుత్వపాలకులకు వారధిగా అందర్నీ కలుపుకుని ముందుకు తీసుకు పోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బలిజే వేణు, కొత్తపల్లి నవీన్,మాలోతు దేవ్ సింగ్, తుడుం క్రాంతి కుమార్,కొడిమాల రాజేందర్, అంకేశ్వరపు వంశీ, చెన్నబోయిన బుచ్చిబాబు, బంక ప్రవీణ్,బాసాని మల్లికార్జున్, జక్కుల కృష్ణమూర్తి, సురేష్,గిరబోయిన రాజు,తుడుం రవిందర్,తుడుం రాజు పాల్గొన్నారు.

## చర్ల కళాకారునికి  ఘన సత్కారం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాచలంలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో శ్రీ శ్రీ కళావేదిక టీమ్ ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొని  ఇది ఆరంభం అనే చక్కటి శీర్షికతో కవితా పఠనం చేసినందుకు చర్ల ప్రాంతానికి చెందిన కవి,రచయిత తంగెళ్ళపల్లి శంకరాచారికి ఆలయ సిబ్బంది ప్రశంసల జల్లు కురిపించారు రామాలయం ఈఓ శ్రీమతి ఎల్.రామాదేవి మరియు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు చిట్టె లలిత చేతులమీదుగా సన్మానం ఘనసత్కారం లభించింది. అదే విధంగా ఈ చర్ల ప్రాంతానికి చెందిన కవి తోకల సాంబ శివారావుకు కవితా గానము చేసినందుకు వారి ఇరువురు చేతులమీదుగా సత్కరించడం జరిగింది.

## మహాత్మా జ్యోతిబాపూలే కు
# కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి





**ఏఓ రాజేశ్వర్ కి వినతిపత్రం అందజేసిన బిసి ఐక్యవేదిక నాయకులు**

**జయంతి రోజున అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలి**

ప్రజా గొంతుక న్యూస్ బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జ్యోతిబాపూలే కు భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఏవో రాజేశ్వర్ కి అందజేసినారు అనంతరం వారు మాట్లాడుతూ

మహాత్మ జ్యోతిబాపూలే గారు దేశ స్వతంత్రానికి ముందే సమాజంలో కుల వివక్ష అంటరానితనం నిర్మూలన సమసమాజ స్థాపన కై పాట పాడిన మహెూన్నతమైన వ్యక్తి మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతులను చేసిన వ్యక్తి బాల వివాహం నిర్మూలన సతీ సహ గమనం వితంతు వివాహాలు నిర్మూలించిన గొప్ప సంఘసంస్కర్త ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన సంఘ సంస్కర్త కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరం ఇప్పటికైనా జ్యోతిబాపూలే గారికి భారతరత్న ప్రకటించి ఆయన జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి ఆయన చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పెట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు బోడెంకి మహేష్ కొంతం రాజు అంకం సతీష్ చంద్రగిరి చంద్రమౌళి తోకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వాట్సాప్ గ్రూప్ లో నుండి తొలగించినంత మాత్రాన...
# సంస్థ నుండి తొలగించినట్లు కాదు.... కర్రీ తాతారావు

ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) వాట్సాప్ గ్రూప్ లో నుండి తొలగించిన  మాత్రాన మమ్మల్ని సంస్థ నుండి తొలగించినట్టు కాదని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ( హెచ్ ఆర్ సి ఐ) తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్రీ తాతారావు, స్టేట్ మెంబర్ కర్రీ అపర్ణ బుధవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు అనంతరం  ఆయన మాట్లాడుతూ సంస్థలో చేరేందుకు మెంబర్ షిప్ అప్లికేషన్ ఫారం ఫోటోసు తీసుకొని జాయిన్  చేసుకొని జాయినింగ్ లెటర్ ఇచ్చి ఇప్పుడు వాట్సాప్ గ్రూప్ నుండి తొలగించినంతమాత్రాన సంస్థ నుండి తొలగించినట్లు కాదని మాకు తొలగించినట్లు ఎటువంటి ఉత్తర్వులు ఏమీ అందలేదని అవి అందించే వరకు మేము సంస్థలోనే కొనసాగుతామని అన్నారు మమ్మల్ని తొలగించేందుకు కారణాలు ఏమిటో కూడా ఆ ఉత్తర్వులలో తెలపాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన స్టేట్ మన హక్కుల కమిషన్ కి వెళ్తానని అన్నారు. సంస్థలో జరుగుతున్న ఈ పరిణామాలను జిల్లా అధ్యక్షులు  హెచ్ ఆర్ సి ఐ ఆఫీస్ పెట్టుకొని తన సొంత నిర్ణయాలతోటి ఆఫీసులో సొంతంగా పంచాయతీలు చేస్తూ, జిల్లాలో ఉన్నటువంటి కార్యవర్గ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సొంత నిర్ణయాలతోటి పనులు చేస్తున్నారని , ఎటువంటి జిల్లా కార్యవర్గ సభ్యులతో మీటింగ్ పెట్టలేదని, జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి మొత్తం 12 మంది సభ్యులలో 9 మంది మెజార్టీ సభ్యులు జిల్లా అధ్యక్షులు వ్యవహారాలు సరిగ్గా లేవని ఆయనను తొలగించవలసిందిగా అందరూ సంతకాలు చేసి  హెచ్ ఆర్ సి ఐ సంస్థ లో ఉన్న జాతీయ, స్టేట్ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సంతకాలు చేసిన వాటిని సంస్థ అడ్రస్ కు స్పీడ్ పోస్ట్ చేయడం జరిగినది. జిల్లా అధ్యక్షుల వ్యవహారాలు గురించి  ప్రశ్నించినంత మాత్రాన తొలగిస్తే చూస్తూ ఊరుకోమని  వాట్సాప్




గ్రూప్ నుండి తొలగించి  హెచ్ ఆర్ సి ఐ సంస్థ తో మీకు ఎటువంటి సంబంధం లేదని అనడం సరికాదని ఇది మానవ హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు ఏదైనా సంస్థ లో సమస్య వచ్చినప్పుడు ఇరువర్గాలను ఒక చోట చేర్చి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయాలే తప్ప ప్రశ్నించిన మాత్రాన తొలగించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

# గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశము





ప్రజా గొంతుక ఏప్రిల్ 10 ప్రతినిధి  సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు భారతీయ జనతా పార్టీ దేవరకొండ గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశము టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ , గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి  మల్లేష్ నాయక్  పాల్గొన్నారు వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలంగాణ కోసం నరేంద్ర మోడీ  చేసిన సంక్షేమల గురించి ప్రజలకు చైతన్య పరచాలని, ప్రతి తండాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, నరేంద్ర మోడీ పథకాలను  వివరించాలని  కోరారు

ఈ సమావేశంలో దేవరకొండ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వడ్త్యా బిక్షపతి జాదవ్,టౌన్ అధ్యక్షులు గుండాల అంజయ్య యాదవ్, %ూు% మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్, %ూు% మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, %ూు% మోర్చా మండల అధ్యక్షులు కొర్ర రాజు నాయక్,అంజి నాయక్, శంకర్ నాయక్,జయరాం నాయక్ నందు నాయక్,లచ్చిరాం నాయక్, రవీందర్ నాయక్ మరియు వివిధ నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు

# కళారవళి కమిటీ ఆధ్వర్యంలో  ఘనంగా ఉగాది సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గత 27 సంవత్సరాలుగా కళారవళి కమిటీ ఆధ్వర్యంలో చర్లలో ఉగాది సంబరాలు చేయడం సాంప్రదాయంగా వస్తుంది. కళాకారులకు.కళలకు పుట్టినిల్లుగా ఉంటూ వస్తున్న చర్ల మండలంలో ఈ విధంగా.పంచాంగ శ్రవణంతో మొదలుపెట్టి, వాణి విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు  గురుదేవ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులచేసంస్కృతిక కార్యక్రమాలు, ఒక లఘు నాటిక ప్రదర్శన చేయడం ఎంతో గొప్ప విషయం.అన్ని ప్రాంతాలలో ఈ నాటికలు



.సాంస్కృతిక కార్యక్రమాలకు ఆధరణ తగ్గినప్పటికీ, చర్ల మండలంలో మాత్రం ప్రేక్షకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని కళాకారులను ప్రోత్సహి స్తూండడం చాలా ఆనందదాయకం. ఇంతటి మహెూన్నత  కార్యక్రమమును భుజాన వేసుకొని, చర్ల మండల కీర్తిని  నలు దిశల వ్యాపించే విధంగా చేస్తూన్న కళారవళి అధ్యక్షులు నీలి నందుకు, వారి కమిటీ సభ్యులకు మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ అభినందన తెలియజేశారు.

# జాతీయ ఉపాధి హామీ కూలి రేట్లు పెంచడం హర్షనీయం

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గణపురం ఉపాధి ఆమె కూలీలు గ్రామస్తులు

బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ ముదిరాజ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో బూత్ అధ్యక్షులు సిపిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులకు రోజువారి కూలీ 29 రూపాయలు పెరిగి 300 రూ"లు పెంచడంతో ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసినారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ ముదిరాజ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,ఘనపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలన అందిస్తు పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు.అందులో కొన్ని ముఖ్యమైనవి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల యోజన కింద ఉచిత సిలిండర్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి సంవత్సరం 6000 రూపాయలు,వీధి దీపాలు,చెత్త సేకరణ గ్రామంలో,సి సి రోడ్లు, రైతు వేదిక, నర్సరీలో మొక్కల పెంపకం, స్మశానాక వాటికా,డంపింగ్ యార్డ్, కరోనా వాక్సిన్, రైతులకు ఎరువులపై సబ్సిడీ,సుకన్య సమృద్ధి యోజనా పథకాలు అందించడం గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని దిన దిన అభివృద్ధి



చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.తెలంగాణ బాగుపడాలి అంటే చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి,కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ పరిగి ఇన్చార్జి రామచంద్రయ్య, హనుమంతు,దండు అంజయ్య, చీపిరి రాములు,బిజారం లక్ష్మయ్య, బుడ్డోల్ల వెంకటయ్య,శేఖర్ గౌడ్, బూత్ సభ్యులు,ఉపాధి హామీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ ప్రత్యేకత..! కవిత

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

ఇది ఆరంభం..!
చిరు జల్లు పలకరిస్తుంది
నా కాలం మొదలైందని...
మంచు బొట్టు గిలిగింతలు
పెడుతుంది,
సీతకాలం ఆరంభమని..
చెమట చుక్క కలవరపెడుతుంది
వేసవి తాపాన్ని ఎదుర్కోవాలని
ఏ కాలం ఆరంభంమో సతమత
మవుతున్న వేళ..
చిరుజల్లు హాయిని
మంచు బొట్టు ఆనందాన్ని
ఇచ్చు కనుక ఇది ఆరంభం అని
భ్రమ పడి లేచి...
చెమట చుక్క కదా నన్ను నిద్దుర
లేపింది
అని తెలుసుకొని
చెమట చుక్క కదా రాబోయే
కాలాలు నీకు హాయిని ఇస్తాయి
అని చెప్పింది అని మేల్కొని..
చెమట చిందిస్తే కానీ సుఖపడమని
ఉగాది పండుగ వేసవిని పరిచయం
చేస్తూ చల్లని దీవెనలు ఇచ్చింది..
రాబోయే కాలాలు చల్లగా
జీవించమని రెండు కాలాలు పాటు
పచ్చగా ఉండమని పచ్చడిని రుచి
చూపించింది...
ఉగాది పండుగ ఒక గురువుగా
ముందుకు నడిపించింది..!
ఇది ఉగాది పండుగ ప్రత్యేకత..!
మీ.తంగెళ్ళపల్లి శంకరా చారి (కవి, రచయిత )

# యాసంగి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి :

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రైతన్నల శ్రేయస్సు కోసం వారు పండించిన పంటలు ప్రభుత్వం నేరుగా గ్రామాల్లోనే కొనుగోలు చేలనే ఉద్దేశంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండల పిఎ సి ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు

ఈ సందర్భంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి, కృష్ణ మీనన్, నెక్కొండ పిఎసి ఎస్ సీఈవో మోడెం సురేష్ , ఏ ఈ ఓ వసంత, రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ , రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ఖర్చు అవుతుందని ఈ ఖర్చును రైతుల శ్రమను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పిఎ సి ఎస్ నెక్కొండ యాజమాన్యం నేరుగా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఖర్చును, శ్రమను తగ్గించుకోవాలని రైతులను కోరారు . రైతన్నలు ముందుచూపుగా వారు పండించిన పంటను తాలు మట్టి లేకుండా చూసుకోవాలని లేనియెడల మిల్లర్లు కటింగ్ చేస్తారని దీనివల్ల రైతు నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని అందుకోసమే రైతులకు ఒకరోజు అవగాహన జిల్లా స్థాయి అధికారులు మార్కెట్ యార్డులో కల్పించారని గుర్తు చేశారు. నేడు మండలంలోని నెక్కొండ



వ్యవసాయ మార్కెట్ యార్డు తో పాటు ,పెద్ద కోరుపోలు, చిన్న కొరుపోలు, నాగారం, దీక్షకుంట, అప్పలరావుపేట, గ్రామాలలో నెక్కొండ పిఎ సి ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించమని తెలిపారు . ఈ కార్యక్రమంలో రైతులు ఆయా గ్రామాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల వ్యవసాయ ఇన్పుట్ డీలర్ అవగాహన సదస్సు




ప్రజాగొంతుక న్యూస్ రాయికల్

అల్లిపూర్ గ్రామంలో రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి మాట్లాడుతూ 75% జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు ఉన్నారని రైతుల పక్షాన ఆలోచించి నాణ్యతమైన విత్తనాలను తీసుకురావాలని విత్తన చట్టం ఎరువుల నియంత్రణ చట్టం ప్రతి ఏవో పరిధిలో ఉంటుంది డీలర్స్ సంబంధించిన సీడ్స్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ స్టాక్ రిజిస్టర్లు షాపుల్లో తప్పనిసరిగా ఉపయోగించి ఏప్రిల్ ఒకటి నుండి మార్చి 31 వరకు స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలియజేశారు సంబంధించిన కంపెనీ యొక్క పిసిలు ఉంటేనే రైతులకు సరుకులు పంపిణీ చేయాలని పైన వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ రాయికల్ మండల డీలర్లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక ఏప్రిల్ 10 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ.....

దేవరకొండ మండలంలోని జరుపుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జారుపుల సర్యా నాయక్,మాజీ ఉప సర్పంచ్ జరుపుల కోటేష్ నాయక్,మాజీ వార్డు సభ్యులు తో పాట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువకులు , కార్యకర్తలు,వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ . అనంతరం కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ , ఎంపిపి బిక్కు నాయక్ , లోచన్ సింగ్ , వడ్త్యా బిక్కు మాజీ ఎంపీటీసీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 10

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని మంథని పట్టణానికి చెందిన రమేష్ బుధవారం మండల విద్యాధికారి లక్ష్మికి వినతి పత్రం అందజేశారు.

ఈ క్రమంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ జి . ఓ.ఎం.ఎస్ నెంబర్.1 ప్రకారం నిబంధనలు పాటించడం లేదని, నిర్ణీత ఆట స్థలాలు లేకుండా, ప్రభుత్వ పాఠశాలలకు కనీసం ఒక కిలోమీటరు దూరంలో ఉండాల్సిన ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేసి, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో దాసరి రమేష్ వెంట మంథని జర్నలిస్ట్ ప్రెస్ భవన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొయ్యాల రాజమల్లు, కోశాధికారి ఆవునూరి సంపత్, రఫిక్, సుభాన్ లు పాల్గొన్నారు.

## ఇర్పా శాంత చేతుల మీదుగా కానుక న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ






ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం, తెలుగు నూతన సంవ త్సరాది, క్రోది నామ సంవత్సరాది పర్వదినాన జడ్ పి టి సి. ఇర్పా శాంత కానుక న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.జడ్ పి టి సి. ఇర్పా శాంత ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు ప్రజల పక్షాన ఉండబట్టే ఇప్పటికీ ప్రజలకు న్యాయ ఫలాలు అందుతున్నాయి. వాటికి ప్రధాన కారణం పత్రికలేనని వాస్తవాలను నిర్భయంగా రాసి ప్రజల మన్ననలు పొందాలని పాత్రికేయులను ఈ సందర్భంగా కోరారు. అదే విధంగా ఆమె రాజకీయ ప్రస్థానం 2000వ సంవత్సరం లో మొదటి సారి సుబ్బంపేట గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ గా ఎన్నికయ్యారు, 2006లో యం పి పి గా, 2019లో జడ్ పి టి సి గా ఓటమి ఎరుగని నాయకురాలుగా పదవులు అలంకరించారు,మండల ప్రజల క్షేమమే తన కర్తవ్యం గా భావించి ప్రజా సేవలో మునిగిపోయారు. పదవులు రాగానే పైసలు సంపాదన కోసం పాకులాడే ఈ రోజుల్లో ఇలాంటి నాయకురాలు దొరకడం మండల ప్రజల అదృష్టం గా భావిస్తున్నారు. రాజకీయంలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న. ఓటమి ఎరుగని శాంతక్కను యం యల్ ఎ. గా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి ఇర్పా శాంత తో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం చాలాఆనందదాయకం అని స్వేచ్ఛ క్లబ్ పాత్రికేయులు అన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ మిత్రులు పాల్గొనడం జరిగింది వారందరికీ కానుక న్యూస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

## అల్లీపూర్ గురుకుల పాఠశాలలో

# కరీంనగర్ రీజనల్ కోఆర్డినేటర్ గౌతమ్ తనిఖీలు.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని అల్లీపూర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేసిన ఘటనలో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన నేపథ్యంలో గురుకుల పాఠశాలల కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ గౌతమ్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో జూనియర్ విద్యార్థులపై సీనియర్లు చేసిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్సిఓ గౌతమ్ మాట్లాడుతూ ఆరవ తరగతి విద్యార్థి పై ఏడవ తరగతి విద్యార్థి స్నేహపూర్వకంగా ఉండేవాడని కానీ బాత్రూంకు వెళ్లే సందర్భంలో సీనియర్ మరియు జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన ఘటనలో జూనియర్ విద్యార్థి గాయపడినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థి పాఠశాలలో ఉపాధ్యాయులకు తెలియజేయకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆశ్రయించి ఆందోళన చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఉగాది సందర్భంగా సెలవు దినం కావున పాఠశాలలో ఉపాధ్యాయులు దశల వారిగా విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.విద్యార్థి గాయపడిన విషయం ఉపాధ్యాయులకు తెలుపకపోవడం వల్లే తల్లిదండ్రులు ఆగ్రహించారని



ఆయన వివరించారు. కాగా ఇట్టి ఘటనలో విద్యార్థి పై దాడి చేసినట్లు ఆరోపిస్తున్న విద్యార్థి కి కౌన్సిలింగ్ నిర్వహించామని, పద్ధతి మార్చుకోకపోతే రానున్న అకాడమీక్ సంవత్సరంలో వేరే పాఠశాలకు బదిలీ చేస్తామని ఆయన తెలిపారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అలాగే సెలవు దినాలలోఒకరికి అదనంగా మరొక ఉపాధ్యాయుడు,అనగా ఇద్దరు విధులు నిర్వర్తించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందివ్వడంతో పాటు వైద్యులకు సంప్రదించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

## సమ్మర్ సెలవలకి.వెళ్లే ప్రజలు బంగారము నగదు ఇళ్లల్లో పెట్టకూడదు



- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకి సమాచారం ఇవ్వండి మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.మందమర్రి సర్కిల్ పరిధిలోని ప్రజలకు మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం రావడం, పాఠశాలలు కళాశాలకు సెలవులు కావడంతో విరామం విశ్రాంతి కోసం కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలు, తీర్ధ యాత్రలు ఇతర ప్రయాణాల నిమిత్తం వెళ్లేవారు. ముందస్తుగా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిచగలరని, ఊరు వెళ్లే సమయంలో ఇళ్లల్లో నగదు బంగారాన్ని బ్యాంక్ లాకర్ యందు లేదా సమీప బంధువుల వద్ద పెట్టుకోవాలని. గుర్తు తెలియని వ్యక్తులు, పోకిరిలు తాళాలు.వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పలుపడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. కొత్తవారు, గుర్తు తెలియని వ్యక్తులు, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు

## తెలంగాణ.ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా మంటి శంకర్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 10 రామన్నపేట ప్రజా గొంతుక ప్రతినిధి

రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా మంటి శంకర్. ఉపాధ్యక్షులుగా మద్దెగల్ల నరసింహ.ను నియమిస్తూ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆదేశాల మేరకు. మండల అధ్యక్షులు నోముల శంకర్. బుధవారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు నోముల శంకర్ కు కృతజ్ఞత తెలిపారు ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు .%ఎ%. రమేష్ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య . సీనియర్ నాయకులు బొడిగె.సు దర్శన్ లింగస్వామి తదితరులు.పాల్గొన్నారు

## కాంగ్రెస్ విజయంలో ఎన్ఎస్‌యూఐ కీలక పాత్ర

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి,ఎన్ఎస్‌యూఐ పార్లమెంట్ ఇంచార్జ్ పి.పవన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఎన్ఎస్‌యూఐ కీలక పాత్ర పోషించిందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి, ఎన్ఎస్‌యూఐ పార్లమెంట్ ఇంచార్జ్ పి.పవన్ అన్నారు. బుధవారం ఎన్ఎస్‌యూఐ పార్లమెంట్ ఇన్చార్జికి ఎన్నికైన పి.పవన్ ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సన్మానించారు. అనంతరం పి.పవన్ తో మాట్లాడుతూ విద్యార్థి యువకులను బలపేతం చేసే అవకాశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి విజయం కోసం ప్రచారం చేయాలని పవన్ కు ఆదేశాలు జారీ చేశారు.కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని మరోసారి పట్టుదలతో పనిచేసేందుకు ఎన్ఎస్‌యూఐ నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి హైదరాబాద్‌లో వర్షాలు పడ్డప్పుడు బండి కొట్టుకుపోతే బండి ఇస్తామమని హామీలిచ్చి మోసం చేశారని, అటువంటి నాయకుడిని ఓడించాల్సిన సమయం వచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు మతం పేరు మీద రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు పై అవగాహన



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలోని మాహాదేవపురం, ఇల్లూరు గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఉపాధి పనులు నిర్వహిస్తున్న వారికి మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో , దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రలోభాలకు గురిచేయడం, ఓటర్కు నగదు పంపిణీ తదితర విషయాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ఎలాగో వివరించారు. వృద్ధులు వికలాంగులకు సంబంధించి ప్రత్యేకంగా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అనుమతి లేని వెంచర్ల పై చర్యలు ఏవి





ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ లు వెసి ప్రజలను మోసం చేసి ప్లాట్లు అమ్ముకుంటున్న వెంచర్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తహసిల్దార్ రాజకుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిన గ్రామసభలో ప్రజలు కోరారు. అనుమతి పొందిన వెంచర్లలో గ్రీన్ ల్యాండ్ నిబంధనల ప్రకారం భూమి తీసిన , అది ఎక్కడ ఉందో ఎవరికి తెలియదని ,వాటిని పంచాయతీ అధికారులు గుర్తించి ఫినిషింగ్ చేసి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని సభలో ప్రజలు కోరారు. అలాగే మండల కేంద్రం చుట్టూ అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వెంచర్ల చుట్టూ ఫినిషింగ్ వెసి , దారులు వేసి మొరం లెవెల్ చేస్తున్నారని అందులో ఆ భూముల నుండి మిగతా రైతులకు వెళ్లే వ్యవసాయ చెరువు నీటి కాలువలు పూడ్చిచేశారని ఎవరి అనుమతితో ఊర చెరువు కాలువలను తొలగించారని వారిపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని నీ బంధాలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తున్న వ్యక్తులు అమాయకపు ప్రజలను మోసం చేసి ఇప్పటికే చాలా ప్లాట్స్ అమ్మకాలు జరిగినట్లు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు . వెంచర్ల ముందు ప్రభుత్వ అనుమతి లేదని అధికారులు బోర్డులు పెట్టాలని, లేదా అనుమతి లేని వెంచర్లు చుట్టూ వేసిన ప్రహరి గోడలను తొలగించాలని, సభలో చుట్టుపక్కల రైతులు ప్రజలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సదానంద మాట్లాడుచు నెక్కొండ నుండి అప్పలరావుపేట వెళ్లే దారిలో ఒకదానికి ప్రభుత్వ అనుమతి ఉందని అది కూడా ఎస్సారెస్పీ కాలువ పక్కన ఉందని ఆరు ఎకరాల భూమి నెక్కొండ పరిధిలో ఉందని మిగతా నాలుగు ఎకరాల భూమి అప్పలరావుపేట పరిధిలో ఉందని, ఏ పరిధిలో ఉన్న స్థలంలో ఆ పరిధిలో గ్రీన్ ల్యాండ్ విడివిడిగా ఏర్పాటు చేయాలని మేము వెంచర్ నిర్వహణకు తెలిపినామని అలాగే చేయాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఎకరాకు నాలుగు గుంటల చొప్పున ఎన్ని ఎకరాలు వేస్తే వెంచర్ అన్ని నాలుగు గుంటలు చొప్పున గ్రీన్ ల్యాండ్ కు కేటాయించాలని ఇది నిబంధన అని ఆయన ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలో రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని హ్యాండ్ బోర్లను మరమ్మతులు చేయాలని, రాజీవ్ నగర్ , మర్రి కొమ్ము వద్ద నీటి సరఫరాకు సమస్యలు వస్తే వెంటనే చర్య తీసుకోవడం కోసం నీరు సరఫరా చేయడం కోసం సింటెక్స్ ట్యాంక్ లో నీరు నింపుకొని ఆ ట్యాంకు నుండి పైపుల ద్వారా గ్రామానికి సరఫరా చేయుటకు తక్షణమే పనులు చేపట్టాలని వచ్చే మే నెలలో నీటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ప్రజలు కోరారు. గతంలో పాలకవర్గం చేసిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు, పంచాయతీ అధికారుల పెండింగ్ బిల్లులు మొత్తం ఆ బిల్లులు చెల్లించే లోపే బ్యాంకులకు సంవత్సర లెక్కలు ఉన్నందున నీలిపి వేశారని నిలిచిపోయిన బిల్లులు వారికి వచ్చేలా సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి వీరభద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నేతలు మునిన శ్రీనివాస్, ఈదునూరి సాయి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు తోట సాంబయ్య, ల తోపాటు ఏ ఈ ఓ వసంత, ఈ జీ ఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికూలీలకు రూ 600 ఇవ్వాలి

ఏఐపీకే ఎం ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల అర్జున్ రావు డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఉపాధి హామీ కూలీలకు అందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలనీ,

ఉపాధి కూలీలకు రూ.12,000 జీవన భృతి కల్పించాలనీ

కంకణాల అర్జునరావు




ఏ ఐ పి కె ఎం యస్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం కొణిజర్ల మండలం తీగలబంజరలో ఉపాధి హామీ చట్టం పని ప్రదేశాల దగ్గరకు వెళ్లి సర్వే చేసి, కూలీల వద్ద గ్రూప్ మీటింగ్ నిర్వహించి,మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా కె అర్జునరావు మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పథకం ద్వారాపనులు చేసే వారి సంఖ్య జిల్లాలోనే గణనీయంగా ఉన్నదని,కరోనాకు ముందు జిల్లాలోనే 90 లక్షలకు పైగా పని దినాలను పూర్తి చేయగా, కరోనా సమయంలోనూ 60 లక్షలకు పైగా పని దినాలు పూర్తయ్యాయని అంతేగాక, రెండేళు ్గా జిల్లాకు కేటాయిస్తున్న పని దినాల సంఖ్య తగ్గుతుందనీ కంకణాల అర్జునరావు అన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ఏడాది పని దినాల సంఖ్య భారీగా తగ్గిందని. 2022, 23 లో ప్రభుత్వం జిల్లాకు 54 . 42 లక్షల పని దినాలు లక్ష్యంగా చేయాలని పని కోసం ఎదురుచూస్తున్న కూలీల సంఖ్య జిల్లాలో భారీగా ఉంటుందని అన్నారు.వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున మార్చి,ఏప్రిల్ నెలలో వీలైన పనులు పూర్తి చేయాలని, కూలీలు చేస్తున్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. 200రోజులు పనిదినాలు కల్పించి,కనీస వేతన చట్ట ప్రకారం రోజుకు రూ 600 రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశంలో నీడకు టెంట్లు, మంచినీళ్లు, పారా, గడ్డపార, బొచ్చ,ప్రమాద ఇన్సూరెన్స్, పనిలో ప్రమాదానికి గురైన కూలీలకు హాజరు శాతంతో పాటు వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని శివలింగం అన్నారు. 12000 రూపాయల జీవన భృతిని తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోవైరా డివిజన్ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు,నాయకులు నూణావత్ భద్రు, బానోత్ బొడ్కా,ఇస్లావత్ భూలి, బానోత్ రుక్మిణి, నూణావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లు బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదు



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

గట్టపల్లి ఇసుక రీచ్ టెండర్ బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదని గట్టేపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు అఖిలపక్ష సభ్యులు ,రైతులు అన్నారు. రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరగా దీక్షలకు మద్దతుగా సుల్తానాబాద్ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడులు దీక్షలకు మద్దతుగా సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టపల్లి ఇసుక రీచ్ వలన మానేరు పరివాహక ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని రైతులకు సాగునీరు అందక పంట పొలాలు సైతం ఎండిపోయాయని ముఖ్యంగా ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఎస్ ఎండి, మైనింగ్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన రీ టెండర్ వచ్చాయని ఇక్కడి వాగు పరిస్థితులు అనుకూలంగా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రి టైండర్ వచ్చాయని, అధికారులు తప్పుడు నివేదిక అందించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇసుక రీచ్ బంద్ అయ్యేవరకు దీక్షలు కొనసాగుతాయని , అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ సర్పంచులు నల్లవెల్లి రాజమౌళి, కోడి కనకయ్య, గుర్రం శ్రీనివాస్ రైతులు అఖిలపక్ష సభ్యులు పాల్గొన్నారు



# చేనేత సమస్యలను పరిష్కరించండి

/ పిల్లలమర్రి శ్రీనివాస్ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

హైదరాబాదులో బుధవారం రోజున మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ మరియు చేనేత సహకార సంఘం అద్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది.రాష్ట్రంలోఉన్న చెనేత సమస్యలపై చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించవలసిందిగా మరియు చెనేత సహకార సంఘాలకు రుణమాఫి చేయవలసిందిగా చెనేత కార్మికులకు నూలుసబ్సిడి స్రిఫ్ట్ స్కీం పునరుద్దరించ వలసిందిగా కొరడం జరిగినది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. భువనగిరి ఎంపి ఎన్నికల గురించి సీఎం భువనగిరి ఎంపి కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి చామలకిరణ్ కుమార్ రెడ్డి ఏడు నీయోజకవర్గ ఇంచార్జు మరియు ఎమ్మెల్యేలు నకిరేకల్ ఎమ్మెల్యేవేములవీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్, భువనగిరిఎమ్మెల్యే అనీల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యేవిప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డిరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారాలు




ప్రజా గొంతుక ఏప్రిల్ 10 ప్రతినిధి

సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

తేదీ -: 13-04-2024 శనివారం రోజున సాయంత్రం 3:30 గంటల' కు దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ నందు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ "కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహాక సమావేశం" ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి విచ్చేయుచున్న ముఖ్య అతిథులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - రోడ్డు %ు% భవనాల శాఖామాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి - భారీ నీటిపారుదల శాఖమాత్యులు కుందూరు జానారెడ్డి - మాజీ మంత్రి వర్యులునేనావత్ బాలునాయక్ - దేవరకొండ- శాసన సభ్యులు

శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి

కేతావత్ శంకర్ నాయక్ - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

కావున దేవరకొండ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, జెడ్పిటిసి, మున్సిపల్ చైర్మన్, పి ఏ సి ఎస్ చైర్మన్లు, మాజీ కె ఏ ఎం సి చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ లు, ఎంపీటీసీ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పత్రికా %ు% ఎలాక్ట్రానిక్, పాత్రికేయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరు.

# దట్టీలతో అడ్డగోలు దోపిడీ

రూ.1500 ఇస్తే కానీ దర్గాలో ఫాతిహాలు ఇవ్వని నిర్వాహకులు

ఇబ్బందులు పడుతున్న భక్తులు

జెపి దర్గాలో బహిర్గతంగా కొనసాగుతున్న అక్రమ వసూళ్లు

అక్రమ వసులపై చర్యలు తీసుకోవాలని భక్తుల వేడుకోలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కొత్తూరు మండలంలోని ప్రఖ్యాతిగాంచిన ఇనుముల్ నర్వ జేపిదర్గాలో నిర్వాహకులు భక్తులను అక్రమ వసూళ్లతో పీడిస్తున్నారు.దర్గాలో పాతిహాలు ఇవ్వడానికి రూ.1500 వసూలు చేస్తున్నారు.పూజారులు, కాంట్రాక్టర్ అనుచరులతో కుమ్మక్కై ఈ అక్రమ దందాను కొనసాగిస్తున్నారని భక్తులు అంటున్నారు.ఇంత దోపిడీ జరుగుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.దర్గా దర్గాకు వెళ్లిన భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో వక్ఫ్ అధికారులు విఫలమవుతున్నారని భక్తులు వాపోతున్నారు. కేవలం పాతిహాలు, లడ్డూల కోసమే 1500 వసూలు చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని ఈ అక్రమ వసూళ్లను నిలిపివేయాలని భక్తులు కోరుతున్నారు.

### పేరుకే కాంట్రాక్టర్

అయితే గతంలో ఉన్న కాంట్రాక్టర్ నాన్ లోకల్ కావడంతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అతని తీయించి వేసి లోకల్ గా ఉండే వారికి కాంట్రాక్ట్ ఇచ్చారు. పేరుకే కాంట్రాక్టర్ కానీ అతడి ప్రణయంతోనే కలిసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు భక్తులు



అంటున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ దందాను అరికట్టి దర్గాకు వచ్చే భక్తులకు ఆటంకాలు కలగకుండా దర్శనమయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## తండ్రి ఆశను నెరవేర్చిన కుమారుడు



-పట్టుదలతో ఉన్నత శిఖరాలు ఎక్కిన సామాన్యుడు

ప్రజా గొంతుక న్యూస్ /ఏప్రిల్ 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం(చుంచుపల్లి ) మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీ లో గత 30 సంవత్సరాలుగా ప్రథమ చికిత్స నిర్వహిస్తూ ఎందరికో ఫస్ట్ ఎయిడ్ ద్వారా తన సేవలను ప్రజలకు అందిస్తున్న రావి కుంట కరుణాకర్ వారి సతీమణి కళావతి చిన్న కుమారుడు దినేష్ హైదరాబాదులో డాక్టర్ పట్టా అందుకోవడం అభినందనీయం . ఈ సందర్భంగా తండ్రి కరుణాకర్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితము హుజురాబాద్ నుండి ఇక్కడికి రావడం జరిగిందని నేను డాక్టర్ కావాలన్న కోరిక నాకు తీరలేదని దానితో నా కుమారుని ఇలాగైనా కష్టపడి డాక్టర్ చేయాలని కోరికతో దినేష్ ను ఎంబిబిఎస్ చదివించాను .నా ఆశలకు ప్రాణం పోసి నా కుమారుడు దినేష్ ఎంతో శ్రమించి పట్టుదలతో ఈరోజు ఎంబిబిఎస్ పట్టా అందుకోవటం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు. యువ డాక్టర్ దినేష్ మాట్లాడుతూ గౌతమ్ పూర్ లో 1999 వ సంవత్సరంలో పుట్టి భారత్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి వరకు చదువుకోవడం జరిగిందని నలంద కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాను. నా తండ్రి ఆశను నెరవేర్చాలని దృడ సంకల్పంతో ఎంబిబిఎస్ పూర్తిచేసి ఈరోజు పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రుల ఆశను నిజం చేసినందుకు చాలా గర్వంగా ఉందని నా తల్లిదండ్రులకు నాకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసిన యువర్ డాక్టర్ దినేష్ . కొడుకు డాక్టర్ గా తమ కళ్ల ముందు ఉన్నందుక తల్లిదండ్రులు కరుణాకర్ కళావతి దంపతులు దేవునికి మనసారా కృతజ్ఞతలు తెలిపారు .

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం తోర్లపాడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ హాజరై ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య తొండల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ సాయి పురం గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి తోర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాసిబొయిన శ్రీనివాసరావు షేక్ ఖన్నం సాహెబ్ షేక్ ఉద్దండు సాహెబ్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోట దేవిడ్ మాగం ప్రసాద్ షేక్ బికార్ సాహెబ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాశీబోయిన లక్ష్మణ్ కాశి బోయిన నాని బొబ్బిలి వీర వెంకయ్య వేల్పుల సాంబయ్య వేల్పుల సత్య%శీ% కాశి బోయిన శేషు బొబ్బిల వీర వెంకయ్య యూత్ నాయకులు వేల్పుల ప్రవీణ్ సీతయ్య బాబు సురేష్ నరేష్ సురేష్ రాంబాబు వెంకటేష్ గోపి దాసు శివ నాగేష్ కాశ్మీర్



నరసింహారావు కాశిబోయిన మధుబాబు రామకృష్ణ నాగుల్ మీరా నాగుల్ భాష తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## అట్టహాసంగా శ్రీవాణి కాలేజ్వార్షికోత్సవ కార్యక్రమం







ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

బుధవారం రోజు నరసయ్య పల్లి లోని విజయ ఏసి గార్డెన్స్ లో శ్రీవాణి డిగ్రీ ,పీజీ కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రేకులపల్లి విజయ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఏం సాధించాలి అనుకుంటున్నారో వాటి కలలుకని ఆ కలను సాకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని తెలపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ కళాశాల వార్షిక నివేదిక సమర్పించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ పీజీ ఇంచార్జ్ శ్రీనివాస్,సదానందం, బండి కుమార్ పాల్గొన్నారు

# శాయంపేట మండలంనూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్

ప్రజాగొంతుక న్యూస్ శాయంపేట /10/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండల వర్కింగ్ జర్నలిస్టులు నూతన ప్రెస్ క్లబ్ కమిటీనీ టియుడబ్లుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సతీష్ ను గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, ముఖ్య సలహదారులుగా సీనియర్ జర్నలిస్టులు దుంపల మహేందర్ రెడ్డి, బాసాని నాగభూషనంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు, తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నిజం తప్పిన వ్యవస్థ పై మడమ తిప్పకుండా ప్రజలకు, ప్రభుత్వపాలకులకు వారధిగా అందర్నీ కలుపుకుని ముందుకు తీసుకు పోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బలిజే వేణు, కొత్తపల్లి నవీన్,మాలోతు దేవ్ సింగ్, తుడుం క్రాంతి కుమార్,కొడిమాల రాజేందర్, అంకేశ్వరపు వంశీ, చెన్నబోయిన బుచ్చిబాబు, బంక ప్రవీణ్,బాసాని మల్లికార్జున్, జక్కుల కృష్ణమూర్తి, సురేష్,గిరబోయిన రాజు,తుడుం రవిందర్,తుడుం రాజు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి.



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసినమునిసిపల్ కార్మిక నాయకులు .

డి నాగేష్ రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారుడు

ప్రజా గొంతుక :శంషాబాద్

భానుడి భగభగ తో విలవిలలాడుతున్నామని మున్సిపల్ కార్మికులు వాపోయారు. బుధవారం మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు కు సిఐటియు మల్లేష్ రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సిబ్బంది కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.... విధులు నిర్వహిస్తున్న సమయంలో వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో అనారోగ్యాలకు గురి అవుతున్నామని తమ గోడును వెల్లడించారు . పనివేళలో కొంత మార్పు చేయాలని ఉదయం 5 గంటల నుండి 12.30 గంటల వరకు కుదించాలని లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. దానికి అనుగుణంగా మున్సిపల్ కమిషనర్ స్పందించి ఉదయం 5 గంటల నుండి 12 .30 వరకు సమయాలలో తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్లేష్, రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారుడు డి నాగేష్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నర్సింగ్, పి యాదమ్మ, ఇంద్ర సాయికుమార్ సత్తయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ దేవస్థానం హుండీ లెక్కింపు



దేవాలయ కార్యనిర్వాహనాధికారి జి. సుధాకర్,చేర్మెన్ నర్సమ్మ రాములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని

పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవాలయ కార్యనిర్వాహనాధికారి జి. సుధాకర్,చేర్మెన్ నర్సమ్మ రాములు ఆధ్వర్యంలో స్వామి వారి హుండీ లెక్కించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఉండి విప్పగా 5,82,701-/- రూపాయలు మరియు స్వామి వారికి మొక్కుబడి రూపంలో వచ్చిన కోడెలు రెండు వేలం వేయగా, ఒకటి బైండ్ల అనంతయ్య 15000-/-,రెండవ కోడె కాశముని మల్లేష్ రూపాయలు 21,500-/- లకు దక్కించుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కుషాయిగూడ కార్యనిర్వాహ్నాధికారి వెంకన్న, పాంబండ దేవాలయ కమిటీ సభ్యులు,దేవాలయం అర్చకులు పాండు శర్మ,దశరథం,శ్రీ సాంబ శివాణి సేవ సంస్థ భక్తులు,వివిధ గ్రామాల భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెరుకు.శివయ్య గౌడ్



వలిగొండలో బిఆర్ఎస్ ఖాళీ

పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మూడవ స్థానమే

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 10 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ ఆయన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు ఆయన వెంట రెండు వందల మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ పోలేపల్లి స్వామి ఎండోమెంట్ డైరెక్టర్ బాలకృష్ణ మాజీ పాల సంఘం చైర్మన్ రాచమల్ల శంకరయ్య పాల సంఘం చైర్మన్ పరమేష్ పోలేపల్లి రాములు వీరస్వామి బొక్క బుచ్చిరెడ్డి మరి 200 మంది బిఆర్ఎస్ నాయకులు చేరారు

## హాలియా ఈద్గా ఖబ్రస్తాన్ వద్ద చెట్లు ముళ్లకంపలు తొలగింపు



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ హాలియా

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా ఖబ్రస్థాన్ నందు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) రేపు (11-04-2024) న జరగబోయే పండుగను పురస్కరించుకొని హాలియా మున్సిపల్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన జెసిబి సహాయంతో ఈద్గా పరిసరాలను శుభ్రంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ గౌరవ సలహాదారు, మస్జిద్ కమిటి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, మాజి మండల్ కో ఆప్షన్ మెంబర్,ఈద్గా ఖబ్రస్తాన్ అధ్యక్షుడు మొహమ్మద్ బాబోద్దిన్, మైనారిటి నాయకులు షేక్ గౌస్, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు అండగా జర్నలిస్ట్ "కేపి"

సహకార యునియన్ రాష్ట్ర మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్

టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపిక పట్ల హర్షం

గర్/ప్రజా గొంతుక ప్రతినిధి:





నిఖార్సైన వార్తలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూ, నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు సంపాదించుకున్న డైనమిక్ జర్నలిస్ట్ ఎండి. ఖాజాపాషా (కేపి) అని సహకార సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజా వరప్రసాద్ అన్నారు. టీయూడబ్ల్యూజే (143) జర్నలిస్టు సంఘం రాష్ట్ర శాఖలో కార్యనిర్వహక కార్యదర్శిగా ఎంపిక చేయడం హర్షనీయమని ఆయన అన్నారు. దాదాపు మూడు దశాబ్దాల కాలం నుండి ఎన్నో సంచలనాత్మక కథనాలతో ప్రజలకు జర్నలిస్ట్ కేపీ ఎంతో సుపరిచితమని అన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన వార్తలను అత్యంత శీఘ్రంగా అందిస్తూ సోషల్ మీడియా ద్వారా కూడా తన ఉన్నతిని చాటుకున్నాడని అన్నారు. వాస్తవాలను ప్రతిబింబించడంలో ఖాజా పాషాది అందెవేసిన చెయ్యి అని అన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యతలు తీసుకోవడం మంచి విషయమని ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు కూడా ఉంటుందని అన్నారు. మొదటి నుండి జర్నలిస్టు ఖాజాపాషా ఎన్నో పోరాటాలు నిర్వహించారని జర్నలిస్టుల కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా వారి వెంట ఉన్నారని పేర్కొన్నారు. విషయ పరిజ్ఞానంతో వచ్చే వార్తలకు విలువ ఎక్కువగా ఉంటుందని అలాంటి వార్తలను ఇవ్వడంలో ఖాజాపాషా ముందుంటారని అన్నారు.

# అనుమతి ఒకచోటికి రవాణా మరొక చోటకి....

కట్టుబడి కి మొత్తం ఇసుక వేరొక గ్రామం నుంచి ఉపయోగించారు.అంటున్న స్థానికులు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు










ఇసుక మాఫియా కు అడ్డుకట్ట వేయలేకపోతున్న సిబ్బంది.

రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియా దళారులు.

మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణానికి ఇసుక మాఫియా దళారులు కూపన్ నిదానపురం పేరు మీద ఉండగా మధిర కు అక్రమంగా రవాణా చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలియజేసినప్పటికీ మంత్రి మాటలు లెక్కచేయకుండా ఇసుక అక్రమ రవాణా రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న ఇసుక దళారులు పంచాయతీ సెక్రెటరీ ఇచ్చిన కూపన్ లో నిదానపురం వరకు రవాణా చేసుకునే వీలున్నప్పటికీ దానిని మధిర పట్టణంలోని వాణిజ్యా సముదాయాల కొరకు నిర్మించే నిర్మాణానికి తోలుతున్నట్టు సమాచారం. స్థానికులు తెలియజేసిన సమాచారం నిదానపురం గ్రామానికి చెందిన ఇసుక కూపన్ను ఒక కూపన్ సాయంతో రోజు మొత్తం పదుల సంఖ్యలో రవాణా చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుక రవాణా చేసే ప్రతి ఒక ట్రాక్టర్ను క్షుణ్ణంగా పరిశీలించి వారి యొక్క కూపను పరిశీలించి తప్పుడు సమాచారం ఉంటే కఠిన శిక్షలు అమలు చేయాలని పలువురు పోలీస్ శాఖ వాళ్ళని, ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా అధికంగా జరుగుతుందని దీనిపైన పోలీస్ శాఖ వారు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా చేస్తున్న ఇసుక దళారులకు కఠినంగా శిక్షలు అమలు చేయాలని మధిర ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక పౌండేషన్ ద్వార బహుమతుల ప్రదానం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం రోజున పాలకుర్లశివయ్యగౌడ్ స్మారక పౌండేషన్ ఆద్వర్యంలో చౌటుప్పల్ లోని తెలంగాణరాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాదీని పురస్కరించుకొని శ్రీ మదంధ్ర భారత, భాగవత పద్య కంఠస్థ పోటీలు తెలుగుభాష మాదుర్యం పైన సదస్సు ప్రకృతిని ప్రేమిద్దాము. ఉగాది పర్వదిన పరమార్ధము వివరణ కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనైనది. ఈకార్యక్రమమునకు పాఠశాల ప్రిన్సీపాల్ కే.సరోజ ఆద్యక్షత వహించారు. ముఖ్య వక్తగా ప్రముఖ సాహితీవేత్త శ్రీ బావనాఋషి కళానికేతన్ వ్యవస్థాపక అద్యక్షులు కళాకారులు బడుగుశ్రీరాములు మాట్లాడుతు మన తెలుగు భారత భాగవతాలు మన సంస్కృతి మార్గదర్శకాలు అని ఆదికవి నన్నయ శ్రీవాణి గిరిజా శ్చిదాయదధతో ప్రారంబీస్తే భాగవతంను పోతన్న శ్రీ కైవల్యపదంబు జెరుటకై చింతించెదన్ అని నాంది శ్లోకంతో ప్రారంబించారు. వేదయుగం నుండి వెల్లువిరిసిన భారత ఆద్యాత్మిక, వైజ్ఞానిక,సాంఘిక, రాజకీయ సంస్కృతి సంప్రదాయాల సంపూర్ణ జీవన చిత్రణమే మన భారత భాగవతాలు ఈకార్యక్రమ పోషకులు పిఎస్జీ పౌండేషన్ ఛైర్మన్ పాలకుర్లమురళిగౌడ్,మాట్లాడుతు భారత భాగవతలలో మన జీవన ప్రస్టానంలోని అన్ని సమస్యలకు సమాదానాలు లబించునని అన్నారు. విజేతలు కీర్తన, శివాని,పిశ్రావంతీ,పిఅక్షయ, బి శ్రీజ,పిశ్రుతీ, కేకల్పణ,కార్తిక, హేమ,శ్రీజ,మనస్వి అదేవిదంగా ఉగాది పురస్కారంను పాఠశాల ప్రిన్సీపాల్ కే సరోజకు అందజేయనైనది.



# అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా సెక్టార్ పరిధిలోని అలీనగర్ అంగన్వాడి సెంటర్ పరిధిలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,సిడిపిఓ గంధం పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్యారాంబదశ విద్య ప్రోగ్రెస్స్ కార్డు ప్రాముఖ్యత పిల్లల పేరెంట్స్ కు వివరించడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్యా ద్వారా శారీరక సాంఘిక,మానసిక, భాషా, భావోద్వేగాభివృద్ధి, మేధో వికాసం జరుగుతుంది. ఈ బాల్యారంభవిద్య ద్వారా పిల్లల్లో అభివృద్ధి నైపుణ్యాలు గుర్తించి వారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అభివృద్ధినీ పరిశీలించి స్టార్స్ ఇవ్వడం జరుగుతుంది. పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను పేరెంట్స్ ముందు ప్రదర్శించడం జరుగుతుంది. పిల్లలకు మంచి అలవాట్లు, బడి మానివేతను తగ్గించడం, పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లలకు నేర్పించడం జరుగుతుంది. తదుపరి పిల్లల యొక్క బరువు ఎత్తు తీసి వాళ్ల పోషణ స్థాయిని గ్రోత్ కార్డులలో చూపించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్,కే రమాదేవి ,అంగన్వాడి టీచర్ ఫర్జానా, స్కూల్ టీచర్స్ రజియా బేగం, మహేశ్వరి, హెల్పర్ మంగమ్మ పిల్లల పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.







# రంజాన్ పండగ ప్రాముఖ్యత

సూర్యోదయం నుంచి
సూర్యాస్తమయం వరకు...ఉపవాస దీక్షలు
రంజాన్ నెలను అత్యంత పవిత్రమైన నెలగా భావిస్తారు.
ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు.
పాత్రికేయులు నసీర్ పాషా

ప్రజాగొంతుక,చౌడాపూర్:
మండల కేంద్రంలో జామియా మస్జీద్ లో బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది.రంజాన్ పండుగ సందర్భంగా పాత్రికేయులు నసీర్ పాషా మాట్లాడుతూ....ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు.చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్',దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు.దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే 'రంజాన్ మాసం' అని అన్నారు.

ఉపవాస దీక్షలు,ఆధ్యాత్మిక సందేశాలు
ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు,కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది.ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు...ఉపవాస దీక్షలు :-
రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహరీతో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తుంది.

ఇఫ్తార్ విందులు,సుర్మా ఇఫ్తార్ విందులు:-
ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న వారు ఉపవాసదీక్ష ఉప్పుతో





కూడా విరమించే అనుమతిఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్ను తయారు చేసుకుని తింటారు. వీటికి సంబంధిన ప్రత్యేక హోటళ్ళు కూడా ఉంటాయి.

'సుర్మా'తో కళ్లకు కొత్త అందం
కళ్లకు 'సుర్మా' పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నత్ గానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ సదా సుర్మా పెట్టుకునేవారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ముస్లింలు అందమైన భరిణెల్లో వీటిని దాచుకొని ఇంటికి వచ్చిన అతిథులకు అత్తరుతో పాటు కళ్లకు పెట్టు కోవడానికి కూడా ఇవ్వడం సంప్రదాయం. ప్రతి నమాజుకు ముందు సంప్రదాయం ప్రకారం ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు, ఇది కళ్ళకు మేలుచేస్తుంది.

నమాజ్ విశిష్టత..
ప్రతి మాసంలోను శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్ కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుల్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహాభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు, ఆత్మీయులకు తినిపిస్తారు. నేటితో వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

దానధర్మాలు ఎందుకు చేస్తారు..?
ఖురాన్ సిద్ధాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తారు,పండ్లు,గోధుమలు, సేమియా,బట్టలు,బంగారం మొదలినవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది.రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం ,భక్తి భావాన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబిస్తారు. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో ఈ రంజాన్ 'రోజా' ఉపవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలి అని సూచించారు, మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో 'రోజా' ఉపవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి, లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది.

# పండుగలు జాతీయతకు,సంస్కృతి వికాసాన్నికి నిదర్శనం

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కేంద్రంలోని పెబ్బేరు ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

రావుల చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యములో పెబ్బేరు మజీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఇట్టి ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలునిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మౌజాంలను,ఇమామ్ ను ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ,ధార్మికత,దాతృత్వాన్నికి ప్రతీక అని అన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో, సోదరభావంతో ఉండాలని ముస్లిం సోదరులు దీక్ష చేస్తారని వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ వైస్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ, కర్రేస్వామీ,మాజీ మార్కెట్ ఛైర్మెన్



బుచ్చిరెడ్డి,వనం.రాములు,దిలీప్ రెడ్డి,ఎం.రాజశేఖర్, గోల్డ్.బాలస్వామి,మాధవ్ రెడ్డి,ఫజల్, మాజీద్,మీడియా కన్వీనర్

నందిమల్ల.అశోక్,ఎం.డి.గౌస్,అర్.వెంకటస్వామి,సంతోష్, జోహెబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ



//ప్రజాగొంతుక న్యూస్/ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి// ఏప్రిల్ 11//

క్రోధ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం మంచిర్యాలలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆవరణలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ నరసయ్య, నగర సహ కార్యవాహ రేవెల్లి బాపు, న్యాయవాది కొట్టే నటేశ్వర్, కర్ణకంటి రవీందర్, శ్రీనివాస్, యోగ మాస్టారు గుండ విజయకుమార్ మరియు నాగార్జున, కార్తీక్, రజనీకర్, సాయి, లెక్చరర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి మండలం నాగవరం తండా రాజపేట శివారులో బుధవారం మధ్య కారు . సైకిల్ మోటర్ ఢీ. కొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు. అక్కడి కక్కడే మరణించారు. సుమారు నాలుగున్నర గంటల. ప్రాంతంలో ఈ సంఘటన జరిగిందని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా ధర్మపురం కు చెందిన వెంకటేష్, జడ్చర్ల ప్రాంతానికి చెందిన రవికుమార్ వనపర్తి నుంచి సైకిల్ మోటార్ పై కొత్తకోట వెళుతుండ గా కొత్తకోట వైపు నుంచి వస్తున్న కారు మార్గ మధ్యంలో సైకిల్ మోటార్లు ఢీ కొట్టింది. సైకిల్ మోటార్ పై ఉన్న ఇద్దరు అక్కడి కక్కడే మరణించారు. మృతదేహాలను వనపర్తి ఆసుపత్రికి తరలించారు. వనపర్తి సిఐ నాగభూషణరావు సంఘటన స్థలాన్ని కి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

-సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ముస్లింలందరికీ పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదనం బచ్చలికూరి నాగరాజు అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల ముస్లింలందరికీ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి లు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదనం అని అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## మానవత్వమే నిజమైన మతం



- డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలసని భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరాస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని కొనియాడారు.మానవత్వమే నిజమైన మతం అని తెలు తెలియజేస్తూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా సోదర భావంతో హిందూ ముస్లిం ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి,ఎంపిటిసి ఆనందం,జోగు వెంకటయ్య గౌడ్, రాంరెడ్డి,తమ్మలి రామచంద్రయ్య,మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్, మహేష్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,ముస్లిం నాయకులు రుక్మాదిన్,మైముద్, జహంగీర్, హబీబ్, హైమద్, రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రమా నీ కుటుంబానికి అండగా ఉంటాం..!



మరణించిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని, కొన్నె గ్రామంలో2000 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ మిత్రుడు నడిమింటి బాలరాజు మరణించిన విషయం తెలుసుకుని క్లాస్ మెంట్ మిత్రులు అందరు కలిసివారి కుటుంబాన్ని పరామర్శించి 20000 వేయి ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏంటే శ్రీనివాస్ , కోపురపు రమేష్ రెడ్డి ,రజినీకాంత్ జుకంటి రాజు, చల్ల కిషన్ , కందుకూరి రాజు ,తాటికొండ ఉపేందర్ ,ఆలేటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా ఈద్గా ఖబ్రస్తాన్ వద్ద చెట్లు ముళ్లకంపలు తొలగింపు



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ హాలియా

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా ఖబ్రస్థాన్ నందు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) రేపు (11-04-2024) న జరగబోయే పండుగను పురస్కరించుకొని హాలియా మున్సిపల్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన జెసిబి సహాయంతో ఈద్గా పరిసరాలను శుభ్రంగా చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ గౌరవ సలహాదారు, మస్జిద్ కమిటి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, మాజి మండల్ కో ఆప్షన్ మెంబర్,ఈద్గా ఖబ్రస్తాన్ అధ్యక్షుడు మొహమ్మద్ బాబోద్దిన్, మైనారిటి నాయకులు షేక్ గౌస్, తదితరులు ఉన్నారు.

## అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే







ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా సెక్టార్ పరిధిలోని అలీనగర్ అంగన్వాడి సెంటర్ పరిధిలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,సిడిపిఓ గంధం పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్యారాంబదశ విద్య ప్రోగ్రెస్ కార్డు ప్రాముఖ్యత పిల్లల పేరెంట్స్ కు వివరించడం జరిగింది.పూర్వ ప్రాథమిక విద్యా ద్వారా శారీరక సాంఘిక,మానసిక, భాషా, భావోద్వేగాభివృద్ధి, మేధో వికాసం జరుగుతుంది. ఈ బాల్యారంభవిద్య ద్వారా పిల్లల్లో అభివృద్ధి నైపుణ్యాలు గుర్తించి వారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అభివృద్ధినీ పరిశీలించి స్టార్స్ ఇవ్వడం జరుగుతుంది.పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను పేరెంట్స్ ముందు ప్రదర్శించడం జరుగుతుంది. పిల్లలకు మంచి అలవాట్లు, బడి మానివేతను తగ్గించడం, పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లలకు నేర్పించడం జరుగుతుంది.తదుపరి పిల్లల యొక్క బరువు ఎత్తు తీసి వాళ్ల పోషణ స్థాయిని గ్రోత్ కార్డులలో చూపించి తల్లులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్,కే రమాదేవి ,అంగన్వాడి టీచర్ ఫర్జానా, స్కూల్ టీచర్స్ రజియా బేగం, మహేశ్వరి, హెల్పర్ మంగమ్మ పిల్లల పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

## పాలకులు ,అధికారులపై పారిశుధ్యం పై గల మెత్తిన విద్యార్థిని



ప్రజా గొంతుక రాయికల్

రాయికల్ మండలం 11వ వార్డులో తమ ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ లో మురికి తో నిండి దుర్గంధం వ్యాపిస్తుందని దానితో విష జ్వరలు తదితర అనారోగ్య ఇబ్బందులు తలెత్తుతున్నాయని విస్డం హైస్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న మనహ ముబిన్ అను విద్యార్థిని అతి చిన్న వయసులోనే సామాజిక స్పృహతో తమ సమస్యపై స్వహస్తాలతో వినతి పత్రం రాసి పురపాలక సంఘ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించింది తమ కాలనీలో డ్రైనేజీ సమస్య వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపింది దాంతో పాటు పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉందని నాలాంటి విద్యార్థులు కూడ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొంది అతి చిన్న వయసులోనే బాధ్యతయుతంతో సమస్య పై అవగాహన తో ఫిర్యాదు చేసిన విద్యార్థినిని పురపాలక సంఘం కమిషనర్ అభినందించారు ఇట్టి సమస్య అతి త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## మండుతున్న ఎండల్లో చల్లటి నీరు అందిస్తున్న సామాజికవేత్త



చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన . కోడూరుశివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కొన్నే గ్రామంలో ప్రజలు మరియు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు కొన్నే గ్రామంలో చలివేంద్రాన్ని సామాజిక సేవ కర్తకోడూరు శివకుమార్ గౌడ్, ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు నాకు ముఖ్యమని ప్రజల కొరకే నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్ల సిద్దిరాములు , టిఆర్ఎస్,గ్రామ శాఖ అధ్యక్షులు సిద్దారెడ్డి, కురమ్ వెంకటయ్య ,చెవిటి శ్రీకాంత్ ,ఇటికాల అభినయ్, ఎంటే శ్రీనివాస్, యట కనకరాజు ,తేలు కిష్టయ్య, అంబాల ఎల్లయ్య ,కందుకూరి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి విరాళం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కేసిరెడ్డిపల్లే లో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి ఇమ్మడి జితేందర్ రెడ్డి 30000 లు విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకొని నా వంతుగా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో ప్రజాసేవ చేయడానికి తాను ముందు ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య, ఐలయ్య, బాల నరసయ్య, కృష్ణ, రాములు, నరసింహులు, నాగరాజు, సత్తయ్య, యాదగిరి, కిట్టయ్య,, కాపర్తి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షులుగా -ఎద్దులరాజు



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

భారతీయ జనతా యువమోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షులుగా వనపర్తి పట్టణానికి చెందిన ఎద్దులరాజుని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వనపర్తి పట్టణ ఇన్చార్జ్ ఓబీసీ ముర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధుగారు నాగర్కర్నూల్ పార్లమెంట్ ఫుల్ టైమర్ విష్ణు కాంత్ పాల్గొని నియామక పత్రం అందజేయడం జరిగింది బి శ్రీశైలం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి యువమోర్చా ఒక వెన్నెముక లాంటిది అలాంటి మూడ్చాలను పటిష్టం చేయాల్సిన అవసరం యువకుల మీద ఉంది కాబట్టి వనపర్తి పట్టణంలో యువమోర్చాను బలిష్టం చేస్తూ యువకులను జాతీయవాదం వైపు మళ్ళించి పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిందిగా సూచించారు

## పెళ్లిరోజు వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,శ్వేతా దంపతుల పెళ్లి రోజు సందర్భంగా కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మాజీ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్, ఎంపిటిసి చెలిమిళ్ల ఆనందం, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ సర్పంచి జోగు వెంకటయ్య గౌడ్,తమ్మలి రామచంద్రయ్య, కుమ్మరి స్వామి,రజక సంఘం మండల అధ్యక్షులు టి రాములు, కడుమూరి రామ్ రెడ్డి,గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి లింగంగారి రాములు,వెంకటయ్య,తదితరులు వాళ్ళు పాల్గొన్నారు.

# మోడీ ఆశీర్వాదంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా





## -అరూరి రమేష్

తొర్రూర్ ఏప్రిల్ 10(ప్రజా గొంతుక )

దేశం సుభిక్షంగా.ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని,అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం లో తొర్రూరు అర్బన్,రూరల్,పెదవంగర మరియు రాయపర్తి మండలాల

బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందన్నారు.గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోదీ ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని,ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలనికోరారు.రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు,తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ ,లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షుడు వైవీ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,మురళీధర్ గౌడ్, కుమారస్వామి,కోటేశ్వర్, మురళీ,మనోహర్,తిరుపతి రెడ్డి,దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న,కొలుపుల శంకర్,పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్,నరేందర్,పులేందర్, అలిసేరి రవిబాబు,వడ్లకొండ రవి,బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్,మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్,గట్ల భరత్,కాగు నవీన్,గంధం రాజు,విజయ్ కుమార్, రాజకుమార్,జగదీష్,శ్రీనాథ్, శ్రీనివాస్,నాగేష్,సంతోష్, శివ,రాజు,అనిల్,శ్రవన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్ లో కనకదుర్గ అమ్మవారి పొంగళ్ళ జాతర మూడవరోజు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వాహించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ చేర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి , లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఇంగువ రమేష్, సిపిఐ నాయకులు మువ్వా లడ్డా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రాయల ?

**-మంత్రుల కుటుంబ సభ్యులకు నో చెప్పడంతో రంగంలోకి రాయల**

**-ఖమ్మం ఎంపీ సీటు కోసం రాయల నాగేశ్వరరావు తీవ్ర ప్రయత్నం**

**-జిల్లా మంత్రులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరిన రాయల**

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎంపిక విషయం రోజుకొక మలుపు పూటకొక పేరుతో తలనొప్పిగా తయారైంది %ూ%ఇంతకీ ఖమ్మం లోకసభ సీటు కమ్మ సామాజికవర్గం నుంచే ఇస్తారా %ూ%అయితే ఎవరు స్థానికుడైన రాయల కా ..? మాజీమంత్రి మండవ కా %ూ%?అనేదానిపై జిల్లాలో రసవత్తర చర్చ జరుగుతుంది %ూ%స్థానికేతరుడిని ఎంపిక చేస్తారని వస్తున్న వార్తల నేపథ్యంలో కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు %ూ%మంత్రుల కుటుంబసభ్యుల్లో ఒకరికి ఇస్తే మరొకరితో ఇబ్బందులు ఉంటాయని భావించిన అధిష్టానం వారికీ టికెట్ ఇవ్వడంలేదని స్పష్టం చేసింది %ూ% జిల్లాకు చెందిన మంత్రులు వారి కుటుంబసభ్యులు కాకుండా వేరే పేర్లు సూచించాలని చెప్పడంతో ఏమి పాలుపోని పరిస్థితిలో మంత్రులు ఉన్నారు

%స్థానికులు కాకుండా స్థానికేతరుల పేర్లు ప్రచారంలోకి రావడంతో పార్టీకి ఇబ్బందులను కొని

తెచ్చి పెట్టె అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి %ూ%ఈనెల 12 వ తేదీన అభ్యర్థి ఎంపిక ఖరారు అవుతుందని అందువల్ల ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై రాష్ట్ర పార్టీ స్పీడ్ పెంచింది %ూ%ఇక జిల్లాకు చెందిన మంత్రుల మాట కూడా కీలకం కానుండటంతో ఆశావహులు వారి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు %ూ% ఎమ్మెల్సీ గా పోటీ చేసి అప్పుడు అధికారం లో ఉన్న బీఆర్ ఎస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చారు రాయల నాగేశ్వరరావు.గత ఎన్నికల్లో పాలేరు టికెట్ ను సైతం ఆశించినప్పటికీ టిక్కెట్ రాలేదు.ఇప్పుడైనా రాయల నాగేశ్వరరావు తనకు ఖమ్మం ఎంపీ సీటు ఇవ్వాలని గట్టిగా కోరుతున్నారు %ూ%ఈవిషయమై ఇప్పటికే జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కలిసి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం %ూ% వారు ఆయన మాటలు విన్నప్పటికి స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలుస్తుంది %ూ% మాజీమంత్రి నిజామాబాద్ జిల్లాకు చెందిన మండవ వెంకటేశ్వరరావు కొత్తగా పేరు చేరింది %ూ% ఈయనకు మంత్రి తుమ్మలతో మంచి స్నేహసంబంధాలు ఉన్నాయి .. జిల్లాలో కార్యకర్తలు మాత్రం స్థానికులకే టికెట్ ఇవ్వాలనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు %ూ%జిల్లాలో పోటీచేసే వారు ,లోకసభకు వెళ్లే అర్హత ఉన్నవాళ్లు చాలామంది ఉన్నారని అలాంటి వారిని ఎంపిక చేయాలి కానీ బయటవారిని తేవడం ఏమిటనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఆశించిన సీట్లు వేరే వారికీ



ఇచ్చినప్పటికీ పార్టీ అధికారంలోకి రావాలనే సదుద్దేశంతో టిక్కెట్లను త్యాగం చేసినవారి పేర్లు పరిశీలించాలని డిమాండ్ ముందుకు వస్తుంది %ూ%కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు కష్టకాలంలో ఆయా నియోజకవర్గాలలో పార్టీని కాపాడుకుంటూవచ్చిన వారికీ టికెట్ ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు ..

# అదిగో అల్లదిగో అయోధ్య



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి
అదిగో అదిగో అల్లదిగో...
మన అయోధ్య అదిగో...
బాల రాముని ప్రాణప్రతిష్ట...
అయోధ్యలో అంగరంగ వైభవంగా...
జరిగే కనివిని ఎరుగని రీతిలో...
దేశవ్యాప్తంగా భక్తులు భక్తి భావంతో
ఓ అయోధ్య రామయ్య పూజలు
అందుకోవయ్యా అంటూ...
గ్రామాల్లో దండో పతండాలుగా
ప్రజలు
భక్తి భావంతో భజనలు చేసిరి,,,
శ్రీ రామ నామాన్ని భక్తితో జపిస్తూ...
అయోధ్య వరకు వినిపించేలా...
భక్తితో రామ సంకీర్తనలు
పాడుతూ,,,
ఆనందంగా పల్లకిలో శ్రీ రాముని
ఊరేగింపు చేసిరి...
దివి నుండి భువికి దిగివచ్చిన...
అయోధ్య వాసికి జేజేలు
పలుకుతూ...
అదిగో అల్లాదిగో భక్తుల సంబరం...
రామనామ స్మరణతో మారు మ్రోగే
దేశం..
భక్తుల కోరికలు తీర్చే బాల రాముని
ప్రాణ ప్రతిష్ట...
అంగరంగ వైభవంగా అయోధ్యలో
జరిగే...
భక్తుల దర్శన కోసం అల్లదిగో
అగుపిస్తున్నాడు శ్రీ బాల రాముడు...
భారత కీర్తిని ప్రపంచానికి చాటి
చెప్పేలా...
అంగరంగ వైభవంగా అయోధ్య
రామ మందిరం నిర్మాణం జరిగే...
శ్రీ బాల రాముడు అయోధ్యలో
కొలువయ్యే శుభతరణ గడియలు
జరిగిపోయే...
భక్తుల అర్షద్వానాలు అయోధ్యలో
మారుమ్రోగే...
జయహొ శ్రీ రామ జయహొ...
అంటూ భక్తుల అర్షద్వానాలు
అయోధ్యలో మారు మ్రోగే,
జయ జయ రామ శ్రీ రఘురామ...
నామ స్మరణతో అయోధ్య అంతట,
శ్రీ రామ నామ శబ్దమే వినిపించే...
హిందువుల ఆకాంక్ష నెరవేరిన రోజు,
భక్తుల భక్తి భావంతో సంబరం సాగే,
ఈ జగత్తు అంత శ్రీ రామునికి
జేజేలు పలికే...
భరతమాత గర్వపడేలా...
ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిరి
భక్తులు...
రామ భక్తులంతా రామనామ జపం
చేస్తూ పులకించిరి అయోధ్యలో...
హరే రామ హరే రామ రామ...
హరే హరే అంటూ భక్తులు భక్తి
భావంతో ఆనందంతో ఉప్పొంగిరి,
భారతమాతకు జేజేలు పలుకుతూ
సంతోషపడిరి దేశమంతటా జనం...

# గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య
- పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి







ప్రజా గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:

వరంగల్ పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా.కడియం కావ్య అన్నారు.బుదవారం మండలంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో లింఘాలఘణ పురం మండల పరిధిలోని సుమారు 1000 మంది బిఆర్ఎస్ నాయకులు,యువకులు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి,టిపీసీసీ జనరల్ సెక్రెటరీ,నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పదేళ్ల పాలనలో తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏం లేదని,నరేంద్రమోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలు,ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా మోసం చేసిందన్నారు.విభజన హామీలను అమలు చేయలేదని మండి పడ్డారు.కాంగ్రెస్ ద్వారానే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని,ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మొద్దన్నారు.ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈప్రాంత సమస్యలపై తాను ఎంపీగా పార్లమెంట్‌లో గళమెత్తానని డాక్టర్ కడియం కావ్య అభ్యర్థించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ముందుకు నడిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ,రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అంతే నిజాయితీతో ధైర్యంగా ముందుకు వెళ్తా అన్నారు.కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవని,మత విశ్వాసాలు మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.దేశంలో ప్రజలు రక్షణతో,ఆత్మగౌరవంతో జీవించాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కాంక్షించారు.రాజ్యాంగాన్ని మార్చి లౌకికవాదాన్ని తీసివేస్తామని బిజెపి దురదృష్ట ధోరణి దేశంలో కొనసాగుతుందన్నారు.భారతీయ జనతా పార్టీ దూకుడు అడ్డుకోవాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నా నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించాలని కోరితే వారు వెంటనే హామీ ఇచ్చారని,నాకు ఆరుగురు అక్క చెల్లెలు సింగపురం ఇందిర కూడా నా చెల్లెలుతో సమానం,త్వరలోనే సోదరి సింగపురం ఇందిర కి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు.ఈ ఎన్నికల్లో మీ ఇంటి ఆడబిడ్డ డాక్టర్ కడియం కావ్య ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు.సింగపురం ఇందిర మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కి గెలుపుకు ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు.నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు.గ్యారంటీ పథకాలను నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని కోరారు.లింఘాల ఘనపురం జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి కృషితో వరంగల్ ఎంపీ అభ్యర్థి డా.కడియం కావ్య ను భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు,గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12 న కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజక వర్గ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ జనగామ నియోజకవర్గ విస్తృతస్థాయి సన్నాక సమావేశం ఈనెల 12వ తేదీ శుక్రవారం రోజున జనగామ పట్టణంలోని ప్రెస్టన్ గ్రౌండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జనగామ డిసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విస్తృత స్థాయి సమావేశానికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమన్వయ కర్త మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని,కావునా జనగామ నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్,అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు,అన్ని బూత్ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు,ఎస్సీ సెల్,ఎస్టీ సెల్,ఎన్ఎస్.యుఐ మహిళ విభాగాలు కార్మిక కర్షక మేధావులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ యొక్క సభను విజయవంతం చేయాల్సిందిగా జనగామ డిసిసి అధ్యక్షులు,జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ని శాలువా తో సత్కరించిన యాకూబ్ పాషా



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
భువనగిరి పార్లమెంట్ పరిధిలోని జనగామ నియోజకవర్గం ఉషోదయ కన్వెన్షన్ హాల్లో శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బారాస ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కి మరియు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి,మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య ను బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా తో మైనార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ముస్లిం సోదరులందరికీ రంజాన్ ముబారక్ తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు,కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమాన్ని బొందపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

– భువనగిరి పార్లమెంట్ బారాస ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని భువనగిరి బారాస ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.బుధవారం జనగామ జిల్లాలోని ఉషోదయ కన్వెన్షన్ హాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 గ్యారంటీల అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా సంక్షేమాన్ని పొందబెట్టిందని కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బారాస కారు గుర్తుకు ఓటు వేసి బారాస ను గెలిపించాలని కోరారు.ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోసం ఢిల్లీలో పోరాడుతానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీ టికెట్లను అమ్ముకొని పదేళ్లు కష్టపడ్డ కార్యకర్తలను ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల ముందు సంక్షేమ పథకాలు అమలు ఎలా ఉన్నాయి. ఇప్పుడు పథకాల అమలు ఎలా ఉన్నాయో గ్రామస్తులకు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని బారాస హాయంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ బారాస కు మెజారిటీ వచ్చేలా




ఎంపీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంట్ కు పంపాలి అంటున్న ఎమ్మెల్యే పల్లా

ప్రతి కార్యకర్త కృషి చేయాలని భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.జనగామ నియోజక వర్గంలో ఎమ్మెల్యే కి ఇచ్చిన మెజారిటీ కంటే డబల్ మెజారిటీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవ్వాలని కోరారు.కొమ్మూరి రాజకీయాలపై మాట్లాడుతూ రాజకీయం చేయాలే కానీ అభివృద్ధికి అడ్డు రాకూడదని అన్నారు.మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం,మాజీ ఎమ్మెల్యే మత్తిరెడ్డి యాదగిరి రెడ్డి లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల భారాస పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యం లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని కానీ నేడు ఆరు గ్యారంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కుతూ ఒక్క హామీ ని కూడా నెరవేర్చడం లేదని,ఉచిత బస్ హామీతో తో ప్రభుత్వానికి కోట్ల అప్పు భారం పడనుందని,రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని,జనగామ నియోజక వర్గ ప్రజలు బారాస అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ బాల్దే సిద్ధిలింగం,మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున,జడ్పీ ఛైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి,జడ్పీటీసీ లు,పట్టణ కౌన్సిలర్స్,ఎంపీపీ లు,మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు, భారాస ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.